


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 288, పేజీలు - 08

బుధవారం, మార్చి 5, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# రేవంత్ సర్కార్‌కు బిగ్ షాక్

**- సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం - స్పీకర్ సహా వారందరికీ నోటీసులు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసుపై సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి సర్కార్ మీద సుప్రీం ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రశ్నల వర్షం కురిపిస్తూ అసహనం వ్యక్తం చేసింది. ఈ మేరకు నోటీసులు కూడా జారీ చేసింది సుప్రీం కోర్టు. బీఆర్ఎస్ బీఫాం మీద గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారిన 10 మంది ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకర్ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్ మీద మరోసారి విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం.. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ మీద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రజాప్రతినిధుల పదవీ కాలం పూర్తయ్యే వరకు కూడా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తే విలువలు ఏముంటాయంటూ స్పీకర్‌ను సుప్రీం కోర్టు నిలదీసింది. దీనిపై స్పందించిన స్పీకర్ తరపున న్యాయవాది ఇప్పటి వరకు తమకు నోటీసులు అందలేదని

2లో..



## మళ్లీ మొదటికొచ్చిన
# కుర్చీ లొల్లి

**- కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్.?**

**- సిద్ధరామయ్యకు ఉద్వాసనేనా.? - త్వరలోనే కీలక ప్రకటన?**

**బెంగుళూరు (ప్రశ్న న్యూస్)** కర్ణాటకలో మరోసారి సీఎం మార్పు అంశం తెరపైకి వచ్చింది. 2023లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినపుడు సీఎంగా ఎవరిని ఎంపిక చేయాలి అనే తీవ్ర సందిగ్ధత నెలకొంది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు సీఎం కుర్చీపై ఆశలు పెట్టుకోగా ఎవరికి ఇవ్వాలి, ఎవరిని బుజ్జగించాలి అని కాంగ్రెస్

2లో..



## మోదీ తలుచుకుంటే అది పెద్ద విషయమేమీ కాదు

**- కేటీఆర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీకి సంబంధించి కేంద్రం తీరును కేటీర్ తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. సీసీఐ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించాలని ఉద్యోగులు, కార్మికులు చేస్తున్న నిరసనలు, వారి ఆర్థనాదాలు కేంద్ర ప్రభుత్వానికి వినిపించడం లేదా అంటూ కేంద్ర సర్కారును కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం రోజు పత్రికా ప్రకటన విడుదల చేశారు. సీసీఐకి చెందిన ఎంతో విలువైన యంత్ర పరికరాలను పాత ఇనుప సామాన్ల కింద లెక్కగట్టి ఆన్‌లైన్‌లో అమ్మడానికి టెండర్లు పిలవడం కేంద్ర ప్రభుత్వ దగుల్బాజీతనానికి నిదర్శనమని తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. నిర్మాణ రంగంలో సిమెంట్‌కు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని సీసీఐని పునర్ ప్రారంభించి కార్మికులను ఆదుకోవాలని తాము ప్రభుత్వంలో ఉన్న సమయంలో పదుల సార్లు కేంద్ర మంత్రులను కోరినా వారు కనీసం కనికరించకపోవడం ఆదిలాబాద్ ప్రజలకు వెన్నుపోటు పొడవడమేనని కేటీఆర్ చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి సీసీఐ ఫ్యాక్టరీని పునర్ ప్రారంభించేందుకు

2లో..

## రెడ్‌బుక్ దాని పని అది చేస్తుంది

**- తప్పు చేసినవారిని వదిలేది లేదు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రెడ్ బుక్ దాని పని అది చేసుకుంటూ పోతోందని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీల విజయోత్సవ సభ గుంటూరు జిల్లా మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో నిర్వహించారు. ఈ సభకు సీఎం చంద్రబాబు, కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ క్రమంలో మంత్రి లోకేశ్ మాట్లాతూ ఇచ్చిన మాట ప్రకారం తప్పు చేసిన ఎవ్వరినీ వదిలేది లేదని తేల్చిచెప్పారు.

**- ఒకరోజు ఎమ్మెల్యేగా జగన్ ముద్ర**


ఈవీఎం అయినా, బ్యాలెట్ అయినా ప్రతీ ఎన్నికలో విజయం కూటమిదేనని మంత్రి ఉద్ఘాటించారు. అధికారంలోకి వచ్చిన 9 నెలల్లో కనీవిని ఎరుగని సంక్షేమం అందించిన ఘనత మనదేనని వెల్లడించారు. ప్రజలు కొట్టిన దెబ్బకి పులివెందుల ఎమ్మెల్యే ఇంకా కోలుకోలేదని ఎద్దేవా చేశారు. ఒకరోజు ఎమ్మెల్యేగా జగన్ ముద్ర వేసుకున్నాడని అన్నారు. ప్రజలు ఇవ్వని ప్రతిపక్షహోదా కోసం ఒకరోజు అసెంబ్లీకి వచ్చి ప్రతిపక్ష హోదా ఇవ్వమని అడిగి బెంగుళూరు వెళ్లిపోతాడని దుయ్యబట్టారు.

**- వైఎస్సార్సీపీకి దిమ్మ తిరిగి సీన్ రివర్స్**

వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో మనం ఎదుర్కొన్న పట్టభద్రుల ఎన్నికలు గేమ్ చేంజర్గా మారాయని

2లో..

# వైసీపీ పెద్దలపై టీడీపీ దృష్టి




**- బీజేపీతో జాయింట్ ఆపరేషన్**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ రాజకీయాల్లో కీలక సమీకరణాలు చోటు చేసుకుంటున్నాయి. కూటమి ప్రభుత్వం 2025 -26 బడ్జెట్ ను భారీ అంచనాలతో ప్రవేశ పెట్టింది. ఆర్థికంగా సమస్యలు వెంటాడుతున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల పైన కూటమిలో చర్చ మొదలైంది. ఇటు అయిదు ఎమ్మెల్సీ స్థానాల అభ్యర్థుల ఖరారు పైన కసరత్తు కొనసాగుతోంది. ఈ సమయంలోనే చంద్రబాబు ఢిల్లీ వెళ్తున్నారు. ప్రధాని మోదీ తో సహా కేంద్ర మంత్రులను కలవనున్నారు. ఈ పర్యటనలో రాజకీయ లెక్కలు


2లో..

# ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీ ఫైనల్లో భారత్

**- కోహ్లీ మాస్టర్ ఇన్నింగ్స్ - 4 వికెట్లతో ఆసీస్ చిత్తు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఫైనల్ కు దూసుకెళ్లింది. లీగ్ దశలో అజేయంగా నిలిచిన భారత్ అదే ఆటతీరుతో కంగారూలను ఇంటిముఖం పట్టించింది. మంగళవారం మాజీ చాంపియన్ ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్ లో 4 వికెట్లతో భారత్ ఘన విజయం సాధించింది. ఛేజ్ మాస్టర్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (98 బంతుల్లో 84, 5 ఫోర్లు) భారీ అర్థ సెంచరీతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అలాగే ఈ మ్యాచ్ లో ఛేజింగ్ లో 8వేల పరుగులను కూడా పూర్తి చేసుకున్నాడు. అంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌటైంది.

2లో..




## కాళేశ్వరాన్ని కాదన్నానా..
# బనకచర్లపై రాజకీయం ఎందుకు.?

**- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు**

**- టీడీపీ ప్రధాన కార్యాలయంలో విజయోత్సవ సభ**

**- గోదావరి నీళ్ల అంశం ప్రస్తావించిన సీఎం చంద్రబాబు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** సముద్రంలోకి పోయే నీటిని కరవు ప్రాంతాలకు తరలిస్తే అభ్యంతరమేంటని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ఎమ్మెల్సీల విజయోత్సవ సభలో పాల్గొన్న సీఎం పోలవరం - బనకచర్ల అనుసంధానంపై కీలక వ్యాఖ్యలు చేశారు. సముద్రంలోకి వృథాగా వెళ్లే నీటిని తీసుకెళ్తామంటే కొందరు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టును తాను ఏనాడూ వ్యతిరేకించలేదని స్వాగతించానని అన్నారు. గోదావరిపై ప్రాజెక్టులు కట్టి మీరు కూడా నీరు తీసుకోండని గోదావరి ఒక్కటే తెలుగు ప్రజలకు శ్రీరామరక్ష అని సీఎం అన్నారు. గోదావరిపై ప్రాజెక్టులు కట్టి తెలంగాణ కూడా కరవు ప్రాంతాలకు నీటిని

2లో..

# మంత్రివర్గ విస్తరణపై ప్లాన్ బీ.?

**- నేతలు అనుసరిస్తున్న స్ట్రాటజీ ఏంటి.?**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై చాలామంది మంది నేతలు ఆశలు పెట్టుకున్నారు. అమాత్య పదవి కోసం ఇప్పుడు వాళ్లంతా సరికొత్త వ్యూహాన్ని ఫాలో అవుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వంలో ఆరు బెర్తులు ఖాళీగా ఉండగా వీటిని దక్కించుకోవడం కోసం నేతలు వ్యూహ ప్రతివ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నారు. నేరుగా మంత్రి పదవి

2లో..



## గోదావరి పుష్కరాలకు ఈసారి అన్నీ శాశ్వత ఏర్పాట్లే

**- ప్రణాళికలు రెడీ చేయాలని భట్టి విక్రమార్క ఆదేశం**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో సమ్మక్క, సారలమ్మ జాతర, గోదావరి పుష్కరాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు దేవాదాయ శాఖ అధికారులు ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి కొండ సురేఖ ఆదేశాలతో ఇప్పటికే

2లో..



## వనతారాలో మోదీ పర్యటన

**- పులి పిల్లలకు పాలు తాగించిన ప్రధాని**

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ కలల ప్రతిరూపం వనతారా కృత్రిమ అభయారణ్యం. ఇక్కడ రకరకాల జంతు జాతులు, పక్షి జాతులు మనుగడ సాగిస్తున్నాయి. ముఖ్యంగా,

2లో..



# రేవంత్ సర్కార్‌కు బిగ్ షాక్

కోర్టుకు చెప్పటం గమనార్హం. స్పీకర్ తరపు న్యాయవాది వాదనను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం ఈ కేసులో ప్రతివాదులైన అసెంబ్లీ సెక్రెటరీ, స్పీకర్, రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌తో పాటు హైకోర్టు రిజిస్ట్రార్‌కు కూడా సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులకు మార్చి 22వ తేదీ లోపు సమాధానం ఇవ్వాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను ధర్మాసనం మార్చి 25వ తేదీకి వాయిదా వేసింది. అయితే బీఆర్ఎస్ బీఫాం మీద గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారిన 10 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించేలా ఆదేశాలు ఇవ్వాలంటూ గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై పలుమార్లు విచారణ చేపట్టిన హైకోర్టు సింగిల్ బెంచ్ 10 మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాల్సిందిగా స్పీకర్‌కు ఉత్తర్వులు జారీ చేసింది. కాగా హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పును సవాల్ చేస్తూ అసెంబ్లీ సెక్రెటరీ ప్రత్యేక బెంచ్‌కు అప్పీల్ చేసుకోగా అనర్హులుగా ప్రకటించేందుకు ఎంత సమయం తీసుకోవాలో స్పీకర్ నిర్ణయం తీసుకోవచ్చని తెలిపింది. అయితే ఎన్ని రోజులైనప్పటికీ స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయటంతో ప్రతివాదులకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది.

# మళ్లీ మొదటికొచ్చిన కుర్చీ లొల్లి

పార్టీ అధిష్ఠానం కొన్ని రోజుల పాటు తలపట్టుకుంది. చివరికి డీకే శివకుమార్‌ను ఒప్పించి సీఎం కుర్చీలో సీనియర్ నేత సిద్దరామయ్యకు అవకాశం కల్పించారు. అయితే రెండున్నరేళ్లు సీఎంగా సిద్దరామయ్య కొనసాగుతారని ఆ తర్వాతి రెండున్నరేళ్లు ఆ పదవి డీకే శివకుమార్‌కు ఇస్తారని హస్తం పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతుండగా ఇప్పుడు రెండున్నరేళ్ల పదవి కాలం ముగుస్తుండటంతో మళ్లీ సీఎం కుర్చీపై తీవ్ర ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. త్వరలోనే సీఎం కుర్చీలో నుంచి సిద్దరామయ్యను లేపి, డీకే శివకుమార్‌ను కాంగ్రెస్ పార్టీ కూర్చోబెడుతుందని డీకే శివకుమార్ వర్గం నేతలు పదే పదే చెబుతుండటం గమనార్హం. ఈ నేపథ్యంలోనే కర్ణాటక కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు రాజకీయం తీవ్ర ఆసక్తికరంగా మారింది. కర్ణాటక ముఖ్యమంత్రి పదవి నుంచి సిద్దరామయ్యను తొలగించనున్నారనే వార్తలు ఇప్పుడు బలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీరప్ప మొయిలీ కూడా కన్నడ సీఎం మార్పుపై హింట్ ఇస్తూ చేసిన వ్యాఖ్యలు డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి కుర్చీ దక్కే అవకాశాలు ఉన్నాయనే వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. దీంతో ప్రస్తుతం కర్ణాటక ఉప ముఖ్యమంత్రిగా ఉన్న డీకే శివకుమార్ త్వరలోనే సీఎంగా బాధ్యతలు చేపడతారని పేర్కొంటుండటంతో కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. అయితే వీరప్ప మొయిలీ చేసిన వ్యాఖ్యలపై తాజాగా కర్ణాటక సీఎం సిద్దరామయ్య స్పందించారు. ముఖ్యమంత్రి ఎవరు అనేది కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ నిర్ణయిస్తుందని తాను మరోసారి చెబుతున్నానని పేర్కొన్నారు. అంతేకాకుండా వీరప్ప మొయిలీ లేదా మరెవరు ఏం చెప్పారు, ఏం మాట్లాడారు అనేది ఇక్కడ ముఖ్యం కాదని పార్టీ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయమే ఫైనల్ అని సిద్దరామయ్య సోమవారం తేల్చి చెప్పారు. ఇక ముఖ్యమంత్రి మార్పు ఖాయమని కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో బహిరంగంగా చర్చ జరుగుతున్న వార్తలపై స్పందించిన సిద్దరామయ్య హైకమాండ్ ఆదేశాల మేరకే తాను నడుచుకుంటానని స్పష్టం చేశారు.

# మోదీ తలుచుకుంటే అది పెద్ద విషయమేమీ కాదు

బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేసిందని చెప్పుకొచ్చారు. సీసీఐ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభిస్తే ఆదిలాబాద్‌లోని వేలాది మంది యువతకు ఉపాధి దొరుకుతుందన్న ఉద్దేశంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో చాలాసార్లు ఈ విషయంపై నాటి సీఎం కేసీఆర్ చర్చలు జరిపినట్లు గుర్తుచేశారు. అంతేకాదు తానే స్వయంగా కేంద్ర మంత్రులైన నిర్మలా సీతారామన్, మహేంద్రనాథ్ పాండే, పీయూష్ గోయల్‌ను కూడా పలుమార్లు కలవడంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు కూడా రాసినట్లు పేర్కొన్నారు. మోదీ తలుచుకుంటే సీసీఐని తిరిగి ప్రారంభించడం పెద్ద విషయమేమీ కాదని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఆదిలాబాద్ ప్రజలకు ఆయువుపట్టు లాంటి సీసీఐని తిరిగి ప్రారంభించకుండా ఆ సంస్థ ఆస్తులను వేలం వేసేందుకు సిద్ధమవడం మోదీ ప్రభుత్వ కుటిలత్వానికి పరాకాష్ట అని కేటీఆర్ మండిపడ్డారు. 2018 ఎన్నికల ప్రచారంలో సీసీఐని తెరుస్తామని హామీ ఇచ్చిన బీజేపీ, ఇప్పుడు ఆ సంస్థను స్క్రాప్‌గా అమ్మేందుకు ఆన్‌లైన్ టెండర్లు పిలవడం ఆదిలాబాద్ ప్రజలకు చేసిన మోసమేనని కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు కార్మికులతో కలిసి ఉద్యమిస్తామని, సంస్థ పరిరక్షణ కోసం శాయశక్తులా పోరాడతామని కేటీఆర్ ప్రకటించారు.

# రెడ్‌బుక్ దాని పని అది చేస్తుంది

మంత్రి లోకేశ్ అన్నారు. 2023 పట్టభద్రుల ఎన్నికల్లోనే వైఎస్సార్సీపీకి దిమ్మ తిరిగి సీన్ రివర్స్ అయిందని లోకేశ్ గుర్తు చేశారు. దేశానికి సంక్షేమం పరిచయం చేసింది ఎన్టీఆర్ అని కొనియాడారు. పింఛన్ పెంచినా, అన్న క్యాంటీన్లు ప్రారంభించినా, తల్లికి వందనం ప్రారంభించినా, రైతులకు అన్నదాతా సుఖీభవ కింద నిధులు, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు అన్నీ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని వెల్లడించారు. యువత గెలిపించిన గెలుపు ఇది అని స్పష్టం చేశారు. మార్చి నెలలోనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని మంత్రి లోకేశ్ ప్రకటించారు.

# వైసీపీ 'పెద్దల' పై టీడీపీ దృష్టి

చర్చకు రానున్నాయి. కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

**- ఢిల్లీకి చంద్రబాబు**

ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 5, 6 తేదీల్లో ఢిల్లీకి వెళ్లనున్నారు. 5న ఉదయం ఢిల్లీకి వెళ్లనున్న చంద్రబాబు అదే రోజు ప్రధాని మోదీతో సహా పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం ఉంది. అదే రోజు రాత్రి తిరిగి విశాఖపట్నం చేరుకుని, అక్కడే బస చేస్తారు. 6వ తేదీ చంద్రబాబు తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు రాసిన ప్రపంచ చరిత్ర పుస్తకావిష్కరణ కార్య క్రమంలో పాల్గొంటారు. తిరిగి విశాఖ నుంచే అదే రోజు మధ్యాహ్నం నేరుగా ఢిల్లీ చేరుకుంటారు. 6వ తేదీన ఓ ఆంగ్ల చానల్‌కు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొంటారు. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న వేళ కేంద్రం నుంచి ఆర్థికంగా దక్కించుకునే వెసులుబాటు పైన ముఖ్యమంత్రి చర్చలు చేసే అవకాశం కనిపిస్తోంది.

**- కీలక చర్చలు**

ఇదే సమయంలో రాజకీయంగానూ ఢిల్లీ నేతలతో చర్చించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఏపీలో ఎమ్మెల్యే కోటాలో అయిదు ఎమ్మెల్సీ స్థానాల అభ్యర్థుల ఖరారు పైన కసరత్తు జరుగుతోంది. అయిదు స్థానాలు కూటమికే దక్కనున్నాయి. జనసేన నుంచి నాగబాబుకు సీటు ఖాయమైంది. బీజేపీ తమకు ఒక స్థానం ఇవ్వాలని కోరుతోంది. ఈ సమయంలోనే సాయిరెడ్డి రాజీనామా చేసిన రాజ్యసభ స్థానం బీజేపీకి ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో, ఎమ్మెల్సీ స్థానం వచ్చే సారి బీజేపీకి కేటాయించేలా టీడీపీ ప్రతిపాదిస్తోంది. ఇక వైసీపీ నుంచి మరో ఇద్దరు రాజ్యసభ సభ్యులు పార్టీ మారేందుకు సిద్దంగా ఉన్నారని తెలుస్తోంది.

**- ఢిల్లీ కేంద్రంగా**

ఈ ఇద్దరు ఎంపీలు బీజేపీ - టీడీపీలో చెరొకరు చేరే విధంగా చర్చలు చేస్తున్నట్లు సమాచారం. ఇద్దరి తోనూ బీజేపీ టచ్ లో ఉండటంతో తమ పార్టీలోనే చేరుతారని ఢిల్లీ నేతలు చెబుతున్నట్లు తెలుస్తోంది. ఈ అంశం పైన చంద్రబాబు రాజకీయ చర్చల్లో తన అభిప్రాయం స్పష్టం చేసే ఛాన్స్ ఉందని పార్టీ నేతల సమాచారం. ఇక, ఈ నెల 7న ఏపీ మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఏపీ బడ్జెట్ ప్రతిపాదనలు సంక్షేమ పథకాల అమలు క్యాలెండర్.. ఉద్యోగాల భర్తీ పైన ఈ భేటీలో నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఎమ్మెల్సీ ఫలితాల పైన సమీక్ష తో పాటుగా కూటమి నేతలు ప్రజల్లోకి వెళ్లే విధంగా కొత్త కార్యాచరణ సిద్దం చేస్తున్నట్లు సమాచారం.

# మూడు వాహనాలు ఢీ..బోల్తా..

**వనపర్తి** కొత్తకోట మండలం నాటవెల్లి వద్ద 44వ నంబర్ జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం హైదరాబాద్ నుంచి కర్నూ లు వైపునకు వెళ్తున్న కంటైనర్,డీసీఎం, లారీ ఒకదాని వెనుక మరొకటి ఢీ కొని బోల్తా పడ్డాయి.

దీనితో హైదరాబాద్ నుంచి కర్నూలు వెళ్లి రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.పోలీసులు, హైవే నిర్వహణ సిబ్బంది అక్కడకు చేరుకొని వాహనాలను తొలగించి క్రమబద్దీకరించారు .ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు.

# ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీ ఫైనల్లో భారత్

కెప్టెన్ స్టీవ్ స్మిత్ (73) కెప్టెన్ ఇన్నింగ్స్ తో రాణించాడు. వెటరన్ పేసర్ మహ్మద్ షమీ మూడు వికెట్లతో సత్తా చాటాడు. ఛేదనను భారత్ 48.1 ఓవర్లలో 6 వికెట్లకు 267 పరుగులు చేసి పూర్తి చేసింది. కోహ్లీతోపాటు మిగతా బ్యాటర్లు కూడా తలో చేయి వేశారు. బుధవారం సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగే మ్యాచ్ విజేతతో ఫైనల్లో భారత్ తలపడుతుంది. ఫైనల్ కూడా ఇదే వేదికపై జరుగుతుంది. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపాకు రెండు వికెట్లు దక్కాయి. కోహ్లీకి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.

**- మరోసారి విఫలమైన ఓపెనర్లు..**

కీలకమైన ఛేజింగ్ లో భారత ఓపెనర్లు శుభమాన్ గిల్ (8), రోహిత్ శర్మ (28) మరోసారి విఫలమయ్యారు. ముఖ్యంగా నాకౌట్లో త్వరగా ఔటయ్యే బలహీనతను గిల్ మరోసారి బయటపెట్టుకున్నాడు. రోహిత్ ఉన్నంత సేపు సూపర్ టచ్ లో కన్పించగా, ఆ తర్వాత స్వీప్ షాట్ కు ప్రయత్నించి ఔటయ్యాడు. ఈ దశలో శ్రేయస్ అయ్యర్ (45) తో కలిసి మ్యాచ్ టర్నింగ్ భాగస్వామ్యాన్ని కోహ్లీ నమోదు చేశాడు. చకచకా సింగిల్స్ తీస్తూ, స్ట్రైక్ రొటేట్ చేస్తూ కోహ్లీ బ్యాటింగ్ చేయగా, వేగంగా పరుగులు సాధిస్తూ శ్రేయస్ ప్రత్యర్థిపై ఒత్తిడి పెట్టాడు. వీరిద్దరూ మూడో వికెట్ కు కీలకమైన 91 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. దీంతో భారత ఇన్నింగ్స్ కుదుటపడింది. చివరకు జంపా బౌలింగ్ లో శ్రేయస్ ఔటవడంతో ఉత్కంఠ పెరిగింది.

**- 'కుంగ్ ఫూ' పాండ్యా సిక్సర్లు..**

ఆ తర్వాత మిడిలార్డర్లో కీలక భాగస్వామ్యాలను కోహ్లీ నమోదు చేశాడు. అక్షర్ పటేల్ (27)తో 54 పరుగులు, కేఎల్ రాహుల్ (34 బంతుల్లో 42 నాటౌట్, 2 ఫోర్లు, 2 సిక్సర్లు)తో 47 పరుగులు జోడించడంతో జట్టు విజయం దిశగా వడివడిగా అడుగులు వేసింది. సెంచరీకి చేరువైన కోహ్లీ ఔటై నిరాశపర్చాడు. విజయానికి 50 పరుగులు కావాల్సిన దశలో కోహ్లీ అనవసర షాట్ కు ప్రయత్నించి వికెట్ పారేసుకున్నాడు. ఈ దశలో మ్యాచ్ చెరి సగం అన్నట్లుగా నిలిచింది. ఆరంభంలో ఆసీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో హార్దిక్ పాండ్యా (24 బంతుల్లో 28, 1 ఫోర్, 3 సిక్సర్లు) బంతులు వేస్ట్ చేసినా, తర్వాత మూడు భారీ సిక్సర్లు బాది జట్టుపై ఒత్తిడినంతా తీసేశాడు. అభిమనులు ముద్దుగా కుంగ్ ఫూ పాండ్యా అని పిలుచుకునే ఈ స్టార్ ఆల్ రౌండర్ చివర్లో సిక్సర్లతో జోష్ పెంచాడు. దీంతో భారత్ విజయానికి చేరువలోకి వచ్చింది.

అయితే ఈ దశలో మరో భారీ షాట్ తో మ్యాచ్ ను త్వరగా ముగిద్దామని భావించిన పాండ్యా ఔటయ్యాడు. ఆఖరికి రవీంద్ర జడేజా (2 నాటౌట్) తో కలిసి రాహుల్ జట్టును విజయ తీరాలకు చేర్చాడు. సిక్సర్ తో రాహుల్ మ్యాచ్ ను ముగించడం విశేషం. మిగతా బౌలర్లలో నాథన్ ఎల్లిస్ కు రెండు, కూపర్ కన్నోలీ, బెన్ ద్వార్షియస్ తలో వికెట్ సాధించాడు. ఈ విజయంతో 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఓటమికి ప్రతీకారం తీర్చుకుంది. ఇక మెగాటోర్నీ ఫైనల్ ఈనెల 9న (ఆదివారం) ఇదే వేదికపై జరుగుతుంది.

# మంత్రివర్గ విస్తరణపై ప్లాన్ బీ.?

కావాలని అడుగుతూనే ప్లాన్‌లో భాగంగా మరో ఎత్తుగడ వేస్తున్నారు. దీనిపై పార్టీలో ఆసక్తికర చర్చ మొదల్కొంది. ఇంతకీ మంత్రి పదవి రేసులో ఉన్న నేతలు ఎవరు వాళ్లు అనుసరిస్తున్న స్ట్రాటజీ ఏంటి.? తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి ఏడాదిన్నర కావొస్తోంది. ఇప్పటికీ పూర్తి స్థాయిలో మంత్రివర్గం లేకుండానే ప్రభుత్వం రన్ అవుతోంది. ఖాళీగా ఉన్న బెర్తులను భర్తీ చేయాలని పార్టీ అధిష్టానం భావిస్తోంది. దీంతో ఖాళీగా ఉన్న ఆరు స్థానాల కోసం భారీ పోటీ కనిపిస్తోంది. ఇప్పటికే ఢిల్లీ వెళ్లి కొంతమంది నేతలు? అధిష్టాన పెద్దల ముందు తమ మనసులో కోరిక బయట పెట్టుకున్నారు. ఇదంతా ఒక వైపు చేస్తూనే మరోవైపు ప్లాన్ ఫాలో అవుతున్నారు. మంత్రి పదవి విషయంలో పార్టీపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు రెడీ అవుతున్నారు. ఇదే ఇప్పుడు పార్టీలో కొత్త చర్చకు దారి తీస్తోంది. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మంత్రి పదవిపై కన్నేశారు. ఎప్పటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నారు. ఐతే ఇప్పుడు ప్లాన్ ఫాలో అవుతున్నారు. మంత్రి పదవి విషయంలో రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేయొద్దనే నినాదం అందుకున్నారు. రాష్ట్ర జనాభాలో 42శాతం జనాభా ఒక్క ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే ఉందని దీంతో తనకు మంత్రిపదవి ఇవ్వాలని కోరుతున్నారు. తనకు మంత్రి పదవి ఇచ్చేందుకు సామాజిక సవిరీకరణాలు అడ్డుగా మారితే తాను రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమంటున్నారు. తన నియోజకవర్గం నుంచి పార్టీ ఎవరిని సూచిస్తే వారిని గెలిపిస్తానని వారికైనా మంత్రి పదవి కట్టబెట్టాలని సూచిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు కూడా ఇదే వరుసలో ఉన్నారు.

జిల్లాలో పార్టీ కోసం పడిన కష్టాన్ని లెక్కలోకి తీసుకోవాలని తనకు కేబినెట్‌లో ఛాన్స్ ఇవ్వాలని పట్టుబడుతున్నారు. మంత్రి పదవి దక్కకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని పార్టీ సీనియర్లు, సన్నిహితుల దగ్గర చెప్తున్నారట. ఇక మంత్రి పదవుల విషయంలో గతంలో తమకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్ పట్టుబడుతున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే పార్టీ అగ్రనేతలను కలిసి తమకిచ్చిన హామీలను గుర్తు చేశారు. భువనగిరి పార్లమెంట్ గెలిపించుకొని వస్తే మంత్రి పదవి ఛాన్స్ ఉంటుందని లోక్‌సభ ఎన్నికల సమయంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌కు పార్టీ పెద్దలు హామీ ఇచ్చారట. ఆ విషయాన్ని పదేపదే గుర్తుచేస్తూ పార్టీపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు రాజగోపాల్. ఇక బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చేప్పుడు తనకు మంత్రి పదవి హామీ ఇచ్చారని దాన్ని నిలబెట్టుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కూడా పార్టీపై ప్రెషర్ పెంచినట్లు తెలుస్తోంది. ఇక అటు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు కూడా రాహుల్ కోటరి నుంచి ఒత్తిడి తీసుకొస్తున్నారట. ఇక అటు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కూడా యాదవ సామాజికవర్గానికి కేబినెట్‌లో స్థానం కల్పించాలని ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఉమ్మడి ఏపీలో యాదవ సామాజికవర్గానికి ఖచ్చితంగా అవకాశం ఉండేదని ఇప్పుడు తనకు అవకాశం కల్పించాలని పట్టినపట్టు వీడడం లేదని టాక్. ఇక ఈ మధ్య సీనియర్ నేత వీహెచ్ ఇంట్లో మున్నూరు కాపు సామాజికవర్గ నేతల సమావేశం జరిగింది. మున్నూరుకాపు ఈక్వేషన్‌లో భాగంగా మంత్రి పదవి కోసం ఆది శ్రీనివాస్ కూడా ఒత్తిడి పెంచుతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఓవరాల్‌గా అగ్రనేతలను కలవడం, విన్నపాలు వినిపించుకోవడంతో పాటు పార్టీ మీద ఒత్తిడి తీసుకువచ్చేలా ప్లాన్ బీతో నేతలు సరికొత్త వ్యూహాల అమలు చేస్తున్నారు. మరి ఇది వర్కౌట్ అవుతుందో లేదో చూడాలి.

# కాళేశ్వరాన్ని కాదన్నానా..

# బనకచర్లపై రాజకీయం ఎందుకు.?

తరలించుకోవచ్చని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీకి తరలించే నీటి విషయంలో తెలంగాణ బాధపడవద్దని చివరి ప్రాంతాలకు మిగులు జలాలు తీసుకునే అధికారం ఉందని వెల్లడించారు.

**- దేశంలో ఏపీ అగ్రస్థానంలో నిలిచేలా చర్యలు**

త్వరలోనే తల్లికి వందనం అమలు చేస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు డబ్బులు, మత్స్యకారులకు ఇచ్చిన హామీ మేరకు రూ.25 వేలు అందిస్తామని హామీ ఇచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కారు ఉన్నచోటే అభివృద్ధి ఉంటుందని అన్నారు. కేంద్రం, రాష్ట్రం కలిసి సమష్టిగా పని చేస్తున్నాయని 2047 నాటికి దేశంలో అగ్రస్థానంలో ఏపీ నిలిచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని సీఎం అన్నారు. సమాజంలో పేదరికం లేకుండా చేయడం ఒక్క ప్రభుత్వానికే సాధ్యం కాదని కాని ఆర్థిక అసమానతలు, పేదరికం లేకుండా ఆదాయం పెంచే మార్గం ఆలోచిస్తామని సీఎం వివరించారు.

**- 3 పార్టీల ఐకమత్యం శాశ్వతంగా ఉండాలి**

కూటమి అభ్యర్థుల గెలుపు రాష్ట్ర పునర్నిర్మాణానికి సంజీవనిగా పనిచేస్తుందని సీఎం అన్నారు. గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారని విమర్శించారు. అసాధ్యమనుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్ సుసాధ్యమైందని అసాధ్యమైన విశాఖ రైల్వేజోన్ కూడా పూర్తి చేసుకున్నామని తెలిపారు.

ఎప్పుడు ఎన్నికలు వచ్చినా అందరూ కలిసి పని చేయాలని, అలా కలిసి పనిచేసినప్పుడు ఫలితాలు అనూహ్యంగా ఉంటాయని అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే అందరం కలిశామని అందులో ఎలాంటి స్వప్రయోజనాలు లేవని సీఎం స్పష్టం చేశారు. మూడు పార్టీలు కలిసి సమైక్యంగా పని చేశామని అలాగే ఈ మూడు పార్టీల ఐకమత్యం శాశ్వతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఒకరికొకరు గౌరవించుకొనే సంప్రదాయానికి శ్రీకారం చుట్టాలని సూచించారు. మూడు పార్టీలు ప్రజల్లో ఉంటే భవిష్యత్తులో ఏ పార్టీకీ అవకాశం ఉండదని సీఎం చంద్రబాబు అన్నారు.

**- డీ మారలైజ్ కాకుండా తప్పులు చేయకూడదు**

సీటు కోల్పోతే డీ మారలైజ్ కాకుండా తప్పులు చేయకూడదని సీఎం అన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలిచి చరిత్ర సృష్టించారని హర్షం వ్యక్తం చేశారు. పార్టీ పరంగా తీసుకునే కొన్ని నిర్ణయాలను గౌరవించిన వారిని తిరిగి గౌరవించే బాధ్యత పార్టీ తీసుకుంటుందని తెలిపారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎన్నికల్లోనూ ప్రాధాన్య క్రమంలో బలపరిచిన అభ్యర్థులే గెలిచారని గుర్తుచేశారు.

మొదటి ప్రాధాన్యం ఓటుతోనే ఇద్దరు పట్టభద్రుల అభ్యర్థులు గెలవటం ఓ చరిత్ర అని వెల్లడించారు. విశాఖలో కూడా మనం మద్దతు ప్రకటించిన ఇద్దరు అభ్యర్థులే మొదటి రెండు స్థానాల్లో నిలిచారన్నారు.

# గోదావరి పుష్కరాకలకు ఈసారి అన్నీ శాశ్వత ఏర్పాట్లే

అధికారలు రంగంలోకి దిగారు. గోదావరి పుష్కరాలకు ఇప్పటి నుండే శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేందుకు కసరత్తు ప్రారంభించారు.రాష్ట్రంలో టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాలు ఉన్నందున దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తాజాగా జరిగిన ప్రీ బడ్జెట్ సమావేశంలో ఆదేశించడంతో ఆ దిశగా పనులు వేగవంతం చేస్తున్నారు అధాకారులు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో అర్బన్ పార్క్ లను అభివృద్ధి చేయడం ద్వారా ఐటీ ఉద్యోగులు వీకెండ్ లో రిలాక్స్ అయ్యేందుకు అవకాశం కల్పించడంతోపాటు, టైగర్ రిజర్వ్ ప్రాంతాలు అభివృద్ధి ద్వారా ఆయా శాఖలకు ఆదాయం కూడా సమకూరుతుందని భావిస్తున్నారు.

**- తెలంగాణలో దేవ్షాలయాలపై ప్రత్యేక దృష్టి**

రానున్న పుష్కరాల నేపథ్యంలో పర్యాటక రంగంతోపాటు తెలంగాణలో పురాతన దేవాలయాలను పునరుద్ధరించే పనులపై ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ ప్రత్యేక దృష్టిసారించింది. దేవాలయాల పునరుద్దరణ ద్వారా ప్రజల్లో భక్తి భావన పెరుగడంతో పాటు , దీని ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు చేయూతగా ఉంటుందని అధికారులు భావించారు. అందుకే రాష్ట్రంలోని ఆరు ప్రధాన దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ ల రూపకల్పనపై మంత్రులు ప్రత్యేక దృష్టిసారించారు.

**- పోడుభూముల సమస్యలకు పరిష్కారం..**

అటవీ హక్కు చట్టం ద్వారా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చినప్పటికీ, పట్టాలు ఇచ్చిన భూములు వారు సాగు చేసుకుంటున్న నేపథ్యంలో అటవీ శాఖ తో సమన్వయం లేకపోవడం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదరువుతున్నట్లు గుర్తించిన అధికారుల ఈ విషయాన్ని డిప్యూటి సిఎం బట్టి వద్దకు తీసుకెళ్లారు. దీంతో గిరిజన రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు, వివిధ పంటల సాగుతో అటవీ విస్తీర్ణాన్ని పెంచుకోవడం, సోలార్ విద్యుత్ ద్వారా గిరిజన రైతులకు పంపుసెట్ల వినియోగం వంటి కార్యక్రమాల పై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం సిద్దమైయ్యింది. క్యాంపా పనులు పెద్ద సంఖ్యలో చేపట్టి పచ్చదనాన్ని కాపాడాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకొని చెక్ డ్యాములు, ఇతర పనులు చేపట్టాలని డిప్యూటీ సీఎం సూచించారు.

**- ఐటీ ఉద్యోగుల ఒత్తిడి తగ్గించేలా హైదరాబాద్ లో అర్బన్ పార్కులు**

హైదరాబాద్ మహానగరం తో పాటు సమీపంలోని వివిధ ప్రాంతాల్లో 59 అర్బన్ పార్కులు ఉన్నాయి, ఒత్తిడిలో జీవించే నగర ప్రజలు ఉపశమనం పొందేందుకు వీటిని అభివృద్ధి చేయాలని., స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతోపాటు అర్బన్ పార్క్ ల అభివృద్ది ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను కూడా అన్వేషించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు డిప్యూటి సిఎం బట్టి విక్రమార్క. అంతేకాదు, ఈ ఏడాది వన మహొత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలి, విద్యార్థులకు భాగస్వామ్యం కల్పించాలని సూచించారు. చిన్న చిన్న మొక్కలు కాకుండా రెండున్నర అడుగుల ఎత్తుకు తగ్గకుండా ఉన్న మొక్కలను నాటడం ద్వారా ఎక్కువ సంఖ్యలో బతికే అవకాశం ఉండటంతో ఆ దిశగా చర్యలు చేపట్టేందుకు అధికారులు సిద్దమైయ్యారు.

# గావనతారాలో మోదీ పర్యటన

యపడిన, వ్యాధుల బారిన పడిన జంతువులకు, పక్షులకు చికిత్స అందిస్తూ, వాటిని జాగ్రత్తగా కాపాడుతుంటారు. గుజరాత్ లోని జామ్ నగర్ వద్ద ఉన్న 3 వేల ఎకరాల స్థలంలో అనంత్ అంబానీ ఒక అద్భుతమైన అరణ్యాన్ని సృష్టించారు.

మొత్తమ్మీద ఇది ఒక వన్యప్రాణి పునరావాస కేంద్రం అని చెప్పవచ్చు. తాజాగా వనతారా అడవిని ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించారు. అనంత్ అంబానీ స్వయంగా ప్రధాని వెంట ఉండి ఈ కృత్రిమ అరణ్యంలోని వింతలు, విశేషాలు వివరించారు. ప్రత్యేక ఎన్ క్లోజర్లలో ఉన్న పులులను, సింహాలను ఆసక్తిగా తిలకించారు. ఏనుగులు, జిరాఫీలు, జీబ్రాలు, హిప్పోలకు ఆహారం అందించారు. పులులు, సింహాల కూనలకు స్వయంగా పాలు తాగించారు. వనతారా సెంటర్ డాక్టర్లు, ఇతర స్టాఫ్ తో ప్రధాని మోదీ ముచ్చటించారు. మోదీ వచ్చే సమయానికి ఇక్కడి వైద్య కేంద్రంలో ఓ చిరుతకు శస్త్రచికిత్స జరుగుతోంది. మోదీ ఆ శస్త్రచికిత్స జరుగుతున్న తీరును పరిశీలించారు. ఓ ఏనుగుకు ఎంఆర్ఐ స్కానింగ్ జరుగుతుంటే, అక్కడికి కూడా వెళ్లారు. ఇక్కడి వైల్డ్ లైఫ్ రీసెర్చ్ సెంటర్ లోని ల్యాబ్ ను కూడా పరిశీలించారు.

# కిషన్ వర్సెస్ రేవంత్

## - ఎక్కడ చెడింది....

**హైదరాబాద్ :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. ఒకవైపు ప్రతిపక్షాలను ఎదర్కొంటూ.. ఇంకోవైపు అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టారు. ఏడాది పాలనలో పెద్దగా పొరపాట్లు ఏమీ లేకపోయినా.. సడెన్‌గా ఇప్పుడు కేంద్ర మంత్రిని టార్గెట్ చేయడం తెలంగాణలో హాట్ టాపిక్ అయింది. ఈ విమర్శలు ప్రధానంగా తెలంగాణకు సంబంధించిన ప్రాజెక్టులు, నిధులు, మరియు కేంద్ర?రాష్ట్ర సంబంధాల చుట్టూ తిరుగుతున్నాయి.

రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యల్లో కిషన్ రెడ్డిని తెలంగాణ అభివృద్ధికి అడ్డంకిగా చిత్రీకరిస్తూ, రాజకీయంగా బీజేపీని రక్షణాత్మకంగా నిలబెట్టే ప్రయత్నం చేశారు.రేవంత్ రెడ్డి తరచూ కిషన్ రెడ్డిని హైదరాబాద్ మెట్రో ఫేజ్?2, రీజనల్ రింగ్ రోడ్ మూసీ రివర్ పునరుజ్జీవన ప్రాజెక్టు వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్రం నుంచి నిధులు, అనుమతులు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. 2025 ఫిబ్రవరి 24న ఒక సభలో, 'నా మీద కోపంతో హైదరాబాను, తెలంగాణను అభివృద్ధి చేయకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నాడు. బీజేపీ ఎంపీలు నాతో చెప్పారు నిధులు, పథకాలు తెలంగాణకు ఇవ్వొద్దని కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నాడని' అని రేవంత్ వ్యాఖ్యానించారు. ఈ ఆరోపణల ద్వారా కిషన్ రెడ్డిని వ్యక్తిగత దురుద్దేశంతో పనిచేస్తున్నట్లు చిత్రీకరించారు.రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన విమర్శ ఏమిటంటే, కిషన్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో రహస్య ఒప్పందం కలిగి ఉన్నారని ఆరోపించడం. ఫిబ్రవరి 28, 2025న ఒక పత్రికా సమావేశంలో, 'కిషన్ రెడ్డి తెలంగాణ ప్రాజెక్టులను కేసీఆర్(ఐఅఖీ)ను సంతోషపెట్టడానికి అడ్డుకుంటున్నారు. ఆరు సంవత్సరాల కేంద్ర మంత్రిగా ఒక్క ప్రాజెక్టును కూడా కేబినెట్‌లో తేలేలా చేయలేదు' అని విమర్శించారు. ఈ వ్యాఖ్యల ద్వారా కిషన్ రెడ్డి మరియు బీజేపీపై ప్రజల్లో అనుమానాలు సష్టించే ప్రయత్నం చేశారు.మూసీ రివర్ పునరుజ్జీవన ప్రాజెక్టు విషయంలో కిషన్ రెడ్డి ద్వంద్వ వైఖరిని రేవంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. 'సబర్మతి, గంగా నదుల పునరుద్ధరణకు బీజేపీ నిధులు ఇస్తుంది, కానీ మూసీ ప్రాజెక్టుకు వస్తే కిషన్ రెడ్డి విషం చిమ్ముతున్నారు. ఇది రెండు మనసుల వైఖరి కాదా?' అని ప్రశ్నించారు.

ఈ విమర్శ ద్వారా కిషన్ రెడ్డిని తెలంగాణ ప్రయోజనాలకు వ్యతిరేకంగా నిలబెట్టే ప్రయత్నం చేశారు.రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డిని కేంద్ర మంత్రిగా విఫలమైనట్లు పదేపదే ఆరోపించారు. ఫిబ్రవరి 28, 2025న ఆయన రాసిన లేఖలో, 'తెలంగాణ కోసం రూ.1.63 లక్షల కోట్ల ప్రాజెక్టులకు నిధులు తెచ్చే బాధ్యత కిషన్ రెడ్డిది. కానీ ఆయన తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి విమర్శలు చేస్తున్నారు' అని పేర్కొన్నారు. గతంలో జైపాల్ రెడ్డి, వెంకటస్వామి వంటి నాయకులు కేంద్ర మంత్రులుగా తెలంగాణకు ఎంతో చేశారని, కిషన్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి ఈ విమర్శల ద్వారా కిషన్ రెడ్డిని టార్గెట్ చేయడం వెనుక రాజకీయ లక్ష్యం కనిపిస్తుంది. బీజేపీని తెలంగాణలో బలహీనపరచడం, కాంగ్రెస్ ప్రభుత్వ విజయాలను హైలైట్ చేయడం, మరియు ప్రతిపక్షాలైన ఃఖీ, బీజేపీల మధ్య సంబంధం ఉన్నట్లు నరేటివ్ సష్టించడం దీని ఉద్దేశంగా కనిపిస్తోంది.

ఉదాహరణకు, 'కిషన్ రెడ్డి ఇదేనా నీ నీతి? నిధులు తీసుకరాని దద్దమ్మ? నీకు ఓట్లు అడిగే అర్హత ఎక్కడిది?' అని రేవంత్ వ్యాఖ్యానించడం ద్వారా కిషన్ రెడ్డిని ప్రజల ముందు బాధ్యతారహితంగా చిత్రీకరించారు.ఈ విమర్శలకు కిషన్ రెడ్డి కూడా తీవ్రంగా స్పందిస్తూ, రేవంత్ ఆరోపణలను తిరస్కరించారు. ఫిబ్రవరి 28, 2025న ఆయన మాట్లాడుతూ, 'రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాల నుంచి దష్టి మళ్లించడానికి నన్ను లక్ష్యంగా చేసుకుంటున్నారు. కేంద్రం పాలసీల ప్రకారం పనిచేస్తుంది, రేవంత్ బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారు అని ఎదురుదాడి చేశారు. ఖఖఖప్రాజెక్టుకు ఇప్పటికే అనుమతులు మంజూరైనట్లు, రాష్ట్రం సహకరించడం లేదని కూడా ఆరోపించారు.రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డిని టార్గెట్ చేయడం రాజకీయ వ్యూహంలో భాగంగా కనిపిస్తుంది. ఈ విమర్శలు తెలంగాణ అభివద్ధి చుట్టూ కేంద్రీకతమై ఉన్నప్పటికీ, వ్యక్తిగత దాడులు, రాజకీయ ఆరోపణలతో కూడి ఉన్నాయి. ఈ రాజకీయ ఘర్షణ రాష్ట్రంలో కాంగ్రెస్?బీజేపీ మధ్య ఉద్రిక్తతను మరింత పెంచింది. మీకు ఈ విషయంలో ఏదైనా నిర్దిష్ట సంఘటన గురించి తెలుసుకోవాలనుకుంటే, దయచేసి చెప్పండి, మరింత వివరంగా సమాధానం ఇవ్వగలను!

# సంపాదకీయం

## జీడీపీతో పాటు తలసరి ఆదాయం పెరగాలి

విదేశాలతో దౌత్యసంబంధాలు, వాణిజ్య వ్యూహాలు వివిధ దేశాల ఆర్థిక వ్యవస్థల బలోపేతానికి సహకరిస్తున్నాయి. కొన్ని దేశాలు స్వతంత్రంగా ఎదుగుతున్నాయి. కొన్ని దేశాలు ఇతర దేశాల బలహీనతలను ఆసరాగా చేసుకుని, ఆయుధాల వ్యాపారం చేస్తూ, ఇతర దేశాల సంపదను కొల్లగొడుతూ, తమ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకుంటున్నాయి. భారతదేశం అనాదిగా విదేశీయుల దౌర్జన్యానికి, దోపిడీకి గురవుతున్నా, నిరంతరం న్యాయంగా జీవించడానికే ప్రాధాన్యతనిస్తున్నది. స్వాతంత్ర్యానికి ముందు, స్వాతంత్ర్యం తర్వాత భారత ఆర్థిక స్థితిగతుల్లో ఎన్నో మార్పులు సంతరించుకున్నాయి. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోని బలమైన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా మారింది. మూడవ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని కేంద్ర ప్రభుత్వ ప్రయత్నించడం శుభపరిణామం.అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల విషయంలో భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించడంవలన భారత్ ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం పడుతుందోనని పలువురు మేధావులు ఆందోళన చెందుతున్నారు. అమెరికా రెసిప్రోకల్ టారిఫ్‌ల వలన భారత్‌పై ఎలాంటి ప్రభావం ఉండబోదని ఆర్థిక విశ్లేషకులు గణాంకాలతో సహా వివరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్థిక మందగమనం వలన అనేక దేశాలు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో భారత్ కూడా ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. ప్రపంచ దేశాలు ఆర్థిక సంక్షోభం చవిచూస్తున్న తరుణంలో భారత్ ఆర్థికంగా ఎదగడం ఎలా సాధ్యమయిందో, ఏయే రంగాలు అత్యధికంగా ప్రజలకు ఉపాధి కలిగిస్తున్నాయో, భవిష్యత్తులో భారత్‌ను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించాలో కూలంకషంగా చర్చించాలి.భారతదేశంలో అపారమైన సహజ వనరులున్నాయి. ఖనిజ సంపదకు లోటు లేదు. అపారమైన జల సంపద ఉంది. ఎన్నో నదులకు భారతదేశం పుట్టినిల్లు. భారత దేశంలో ఎన్నో పర్యాటక ప్రాంతాలున్నాయి. ఆదాయ వనరులున్నాయి.హిందూ మహా సముద్రం అరేబియా సముద్రం, బంగాళాఖాతం సరిహద్దులుగా 7500 కి.మీ పొడవైన సముద్ర తీరప్రాంతం మనకుంది. మానవ వనరులకు కొదవలేదు. విద్యావంతులకు కొరత లేదు. యువతరం భారతదేశానికి పెద్ద వరం. భిన్నమైన భౌగోళిక స్వరూపాలతో, పచ్చని వ్యవసాయ క్షేత్రాలతో, దాదాపుగా ప్రపంచంలో పండే పంటలన్నీ మన దేశంలో పండుతాయి. అభివృద్ధికి అవసరమైన అన్ని అనుకూలాంశాలు భారతదేశంలో ఉన్నాయి. అయితే పరదాస్యం నుండి విముక్తి పొంది 78 సంవత్సరాలకు దగ్గరవుతున్నా, ఆర్థికంగా బలోపేతమవుతున్నా ఇంకా భారతదేశం వర్ధమాన దేశంగానే పరిగణింపబడడంలో ఎలాంటి ఔచిత్యం లేదు. అణుశక్తిలోను, అంతరిక్షంలోను భారత్ ముందంజలో ఉంది. మన ఆర్థిక వ్యవస్థ విలక్షణమైన శైలిని కలిగి ఉంది. భారతదేశం మిశ్రమ ఆర్థిక వ్యవస్థను కలిగి ఉంది. ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో కొనసాగుతున్న భారత ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ సంస్థల కన్నా, ప్రైవేటు సంస్థలే పటిష్ఠమైన చర్యలతో లాభాలను ఆర్జిస్తున్నాయి. భారతదేశం స్థూల జాతీయోత్పత్తిలో సేవారంగం, పరిశ్రమలు, తయారీ రంగం, వ్యవసాయం కీలకభూమిక పోషిస్తున్నాయి.భారతదేశం స్థూలజాతీయోత్పత్తిలో వ్యవసాయరంగం వాటా తగ్గుతున్నప్పటికీ, నేటికీ భారతదేశంలోని సుమారు సగం మంది జనాభాకు వ్యవసాయమే ఆధారంగా నిలవడం గమనార్హం. బ్యాంకింగ్, టెక్నాలజీ, హోటల్స్, టెలీ కమ్యూనికేషన్ మొదలైనవి సేవా రంగానికి సంబంధించినవి. భారత జిడిపిలో వ్యవసాయం సుమారు 18% కలిగి ఉంది. భారత ఆర్థిక వ్యవస్థలో 13 నుండి 14% వాటాతో తయారీ రంగం గణనీయమైన భూమిక పోషిస్తున్నది. వచ్చే పది సంవత్సరాల్లో భారత్ జిడిపిలో తయారీ రంగం భాగస్వామ్యం 21 శాతానికి చేరుకుంటుందని ఒక అంచనా.ప్రపంచదేశాలన్నీ ఆర్థికంగా కుదేలైపోతున్న సందర్భంలో భారత్ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడం విశేషం. జాతీయోత్పత్తి గణనీయంగా పెరిగి భారత ఆర్థిక వ్యవస్థ 4.27 ట్రిలియన్ డాలర్లకు చేరుకుని జపాన్‌ను అధిగమించి, సమీప భవిష్యత్తులో 5 ట్రిలియన్ల యుఎస్ డాలర్లకు చేరడం కష్టసాధ్యంకాదని ఆర్థిక పండితుల అంచనా. దశాబ్దకాలం క్రితం వరకు 10వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ పటిష్ఠవంతమై త్వరలో 5 ట్రిలియన్ల డాలర్ల మార్కును చేరుకుని మూడవ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుందని, 2030 నాటికి ఏడు ట్రిలియన్ల డాలర్లతో అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వ్యవస్థలకు దీటుగా మారుతుందనే అంచనాలున్నాయి. భారతదేశం ప్రస్తుతం అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ దేశాలతో పోటీపడుతూ, ప్రపంచంలో బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏర్పడడం ముదావహం. ఐఎంఎఫ్ డేటా ప్రకారం ఆర్థికపరంగా భారత్ తర్వాత స్థానాలను యునైటెడ్ కింగ్ డమ్, ఫ్రాన్స్, ఇటలీ, కెనడా, బ్రెజిల్ దేశాలు ఆక్రమించాయి. జిడిపి వృద్ధిరేటు దేశ ఆర్థికవ్యవస్థ పటిష్టతను సూచిస్తున్నది. అమెరికా తలసరి ఆదాయం 89 వేల డాలర్లు కాగా, భారత్ తలసరి ఆదాయం కేవలం 2936 యుఎస్ డాలర్లు (2 లక్షల 55 వేల రూపాయలు)గా అంచనా వేయబడింది. లగ్జెంబర్గ్, సింగపూర్, ఖతార్, ఐర్లాండ్, నార్వే, స్విట్జర్లాండ్‌లు అధిక తలసరి ఆదాయంతో ధనిక దేశాలుగా పేరొందాయి.దేశ జీడీపీలో ప్రైవేట్ వినియోగం వాటా పెరిగినందున దేశ ఆర్థిక వృద్ధి మరింత సమతుల్యంగా మారుతోందని ఇటీవల విడుదలైన క్రిసిల్ నివేదిక వెల్లడించింది. 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో ముందస్తు అంచనాలో 10 బేసిస్ పాయింట్లు స్వల్పంగా సవరించి 6.5 శాతానికి చేర్చడం జరిగింది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసిన వాస్తవ ఉఆఖ వృద్ధి కరోనా మహమ్మారికి ముందు దశాబ్దంలో వచ్చిన సగటు 6.6 శాతానికి చేరువైంది. సవరించిన వృద్ధి గణాంకాలపై క్రిసిల్ చీఫ్ ఎకనామిస్ట్ ధర్మకీర్తి జోషి మాట్లాడుతూ.. గత ఏడాది వృద్ధిలో 100 బేసిస్ పాయింట్లు పెంచి 9.2 శాతానికి సవరించిన తర్వాత ఈ పెరుగుదల సాధ్యమైందని అన్నారు. సాధారణ రుతుపవనాలు, తక్కువ ఆహార ద్రవ్యోల్బణం, ప్రస్తుత ద్రవ్య చక్రంలో 75-100 బేసిస్ పాయింట్ల రేటు కోతలు వంటి అంశాల కారణంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి సాధించే అవకాశం ఉందని అంచనా వేశారు.దేశంలో ప్రైవేట్ వినియోగం నానాటికీ పెరుగుతుంది. ఇది ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ, గృహ పెట్టుబడులు రెండూ వేగంగా అభివృద్ధి చెందాయి. అయితే భారత్‌లో కార్పొరేట్ పెట్టుబడులు ఇంకా ఆశించినంతగా పుంజుకోలేదు. కొనసాగుతున్న సుంకాల యుద్ధాలు, చైనా డంపింగ్ భయం కారణంగా కార్పొరేట్ రంగం పెట్టుబడులపై అంతగా ఆసక్తి చూపడం లేదు. టారిఫ్‌ల వల్ల వచ్చే నష్టాల సంక్లిష్టత ఇప్పటికే ప్రారంభమైంది. రాబోయే నెలల్లోనూ ఇది కొనసాగే అవకాశం ఉంది. దీంతో మా అంచనాలకు ప్రతికూలతలు సృష్టిస్తుందని జోషి అన్నారు.2024-25 మూడవ త్రైమాసికంలో (అక్టోబర్-డిసెంబర్) జీడీపీ వృద్ధి 6.2 శాతానికి పెరిగింది. ఇది రెండవ త్రైమాసికంలో సవరించిన 5.6 శాతం నుంచి పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి వృద్ధి రేటు 6.5 శాతంగా అంచనా. అయితే 2023-24 ఆర్థిక వృద్ధి రేటును 12 ఏళ్ల గరిష్ట స్థాయి అయిన 8.2 శాతానికి సవరించారు. మరో ముఖ్యమైన పరిణామం ఏమిటంటే.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (ఏప్రిల్-జనవరి) మొదటి 10 నెలలకు ద్రవ్య లోటు రూ. 11.70 లక్షల కోట్లుగా ఉంది. ఇది వార్షిక లక్ష్యంలో 74.5 శాతంగా ఉంది. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి సానుకూల సంకేతాలను చూపడంలో ప్రైవేట్ వినియోగం కీలక పాత్ర పోషిస్తోంది.

# ప్రపంచ వీరుడు, కమ్యూనిస్టు యోధుడు, నాజీల బూజు దులిపిన నాయకుడు జోసెఫ్ స్టాలిన్

### – నేడు ఆయన వర్ధంతి

హద్దులు దాటిన అత్యంత సామ్రాజ్యవాద కాంక్ష కలిగి ప్రపంచానికి ఒక శత్రువు గా మారిన హిట్లర్ ని రష్యా భూభాగం నుండి తరిమి కొట్టి స్టాలిన్ అంటే భయంతో ఆత్మహత్య చేసుకొని మరణించేలా చేసిన మహావీరుడు స్టాలిన్. నేడు సామ్రాజ్యవాదం ఉగ్రవాదం రూపంలో మన దేశాన్ని చుట్టుముడుతున్న అప్పుడు, అమెరికా లాంటి సామ్రాజ్యవాద దేశం ప్రపంచం పై పెత్తనం కొరకు వివిధ దేశాల పై దాడులకు ఎగబడుతున్న అప్పుడు మన దేశంలో ప్రజలు ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిగా మారాల్సి వస్తున్నప్పుడు స్టాలిన్ లాంటి మహా వీరుల చరిత్రను దేశాంతర బాహ్య శత్రువులను మట్టికరిపించిన తీరును ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. అది మాత్రమే కాదు ఒక సామాన్య చెప్పులు కుట్టేవాడి కడుపులో పుట్టిన స్టాలిన్ 12 ఏళ్ల పాటు సోవియట్ రష్యాను పాలించడం, ప్రపంచంలో అగ్ర దేశంగా నిలబెట్టడం వంటి పరిణామాలు ప్రతి ఒక్కరికి ఆదర్శం, ఎంతో ఉత్తేజకరం.స్టాలిన్ 18 డిసెంబర్ 1878లో జార్జియా లో జన్మించారు. ఈయన పూర్తి పేరు జోసఫ్ వవిస్సారి నోవిక్ స్టాలిన్. ఈయన 9 ఏళ్ల ప్రాయంలో పాఠశాలలో చేరారు. 1888 నుండి 1894 వరకు పాఠశాల విద్యను అభ్యసించారు. స్టాలిన్ 15 ఏళ్ల వయసులో రష్యన్ జాతీయ వ్యామోహాన్ని బోధించే బోధనా ఆలయంలో చేరాడు. అక్కని పద్ధతులు చాలా కఠినతరంగా ఉండేవి నిషిద్ధ గ్రంథాలు చదివిన వారిపై కఠిన చర్యలు తీసుకునే వారు. అయినప్పటికీ స్టాలిన్ నిషిద్ధ గ్రంథాలను అభ్యసించేవాడు. మార్క్స్ గ్రంధానికి ఆకర్షితుడయ్యాడు. ఆ ప్రభావంతో ఒక రహస్య సోషలిస్టు సంస్థలో చేరాడు. రైల్వే కార్మికులను సంఘటిత పరిచేందుకు తోడ్పడ్డాడు దానితో 1899లో బోధనఆలయం నుండి బహిష్కరించబడ్డారు. స్టాలిన్ ఒక మార్క్సిస్టు గా మారటం లో ఆ బోధనాలయం కఠిన ప్రవర్తన ప్రభావం చూపింది. స్టాలిన్ యొక్క తెగువకు తోటి కామ్రేడ్స్ స్టాలిన్ నామకరణం చేశారు. 1904లో ఏకాతరిన స్వానిడ్జ్ నో వివాహమాడాడు అని అనారోగ్య కారణంగా మూడేళ్ల అనంతరం మరణించింది. 1917వ సంవత్సరంలో సోషలిస్టు విప్లవం అనంతరం రెండుసార్లు మినిస్టర్ గా సేవలందించారు. 1917 నుండి 23 వా సంవత్సరం వరకు జాతులు కమిషార్ గా 1919 నుండి 1923 వ సంవత్సరం వరకు కార్మికులు మరియు రైతుల పరిశీలకులుగా పని చేశారు. 1922 నుండి 1953 వ సంవత్సరం వరకు అనగా తుది శ్వాస విడిచే వరకు సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీకి ప్రధాన కార్యదర్శిగా అనగా 31 సంవత్సరాలు చేశారు. ప్రధాన నిర్ణయ అధికారం గల పొలిట్బ్యూరోలో కొనసాగారు. 1941 నుండి ఆంత్ర 53 వ సంవత్సరం వరకు సోవియట్ యూనియన్ ప్రధాన మంత్రిగా పనిచేశారు. ఇప్పటి వరకు పరిపాలించిన జార్ చక్రవర్తుల ఆర్థికంగా వెనుకబాటు పట్టేలా చేశారు, వస్తు సంపద నశించి పోయింది, లేదు విద్యా వైద్యం అందుబాటులో లేదు, పరిశ్రమ లు లేమి, నైపుణ్యంగల కార్మికులు లేరు, రవాణా సౌకర్యాలు పూర్తి స్థాయిలో లేవు ఇంతటి క్లిష్ట పరిస్థితుల నుండి మెరుగైన రష్యాను తీర్చిదిద్దటంలో లెనిన్ పాత్ర కీలకంగా ఉంది అయినప్పటికీ 1924వ సంవత్సరం లెనిన్ మరణంతో రష్యా కష్ట పరిస్థితిలో నెట్టివేయబడింది. అటువంటి సందర్భంలో స్టాలిన్ లెనిన్ శవాన్ని భద్రపరచి దాన్ని చూపిస్తూ ప్రజలని అభివృద్ధివైపు ప్రేరేపిస్తూ పాలన ప్రారంభించాడు. స్టాలిన్ దేశాధినేత అయిన అనంతరం మార్క్సిజంలెనినిజం సిద్ధాంతాన్ని ప్రజల ముందు ఉంచాడు, సాహిత్యాన్ని విస్తృత పరచారు, బో లీషి వీక్ పార్టీచరిత్ర ను విశ్వవ్యాపితం చేశాడు. గతితార్కిక చారిత్రక భౌతికవాదాన్ని ప్రజల మధ్యన ఉంచారు. సోషలిజం సిద్ధాంతాన్ని విస్తృత పరచడం లో స్టాలిన్ పాత్ర కీలకమైనది. లెనిన్ యొక్క నూతన ఆర్థిక కార్యకలాపాలను కొనసాగించుటకు స్టాలిన్ పంచవర్ష ప్రణాళికల ద్వారా ప్రయత్నం చేశాడు. మొదటి పంచవర్ష ప్రణాళికను 1928వ సంవత్సరంలో ప్రారంభించి 1933 వరకు కొనసాగించాడు ఈ ఐదేళ్ల కాలంలో ముఖ్యంగా పారిశ్రామికరణ పై దృష్టిసారించాడు. ఇనుము, బొగ్గు, పెట్రోలియం, ఉక్కు కర్మాగారాలు, ట్రాక్టర్లు, యంత్రాలు, విద్యుత్ శక్తి, ఆనకట్టల నిర్మాణం వంటి వాటి పై దృష్టిసారించాడు. రెండో పంచవర్ష ప్రణాళిక 1933 వ సంవత్సరం నుండి ముద్దు 38 వ సంవత్సరం వరకు కొనసాగింది టీవీలో పారిశ్రామికీకరణ కొనసాగిస్తూ నిత్యవసర వస్తువులు ఉత్పత్తి అంతర్ రవాణా సౌకర్యాలు పరిచాడు. 1938 వ సంవత్సరం లో మూడవ పంచ వర్ష ప్రణాళిక లో సాంకేతిక అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ వహించాడు. సహజ వనరుల వినియోగం వ్యవసాయ వృద్ధి కూడా ముఖ్యమైన వాటి గా పరిగణించాడు. దేశంలో నిర్బంధ ఉచిత విద్యా విధానం లోక తీసుకొచ్చాడు మహిళలకు సమాన అవకాశాలు రాజకీయంగా, శాసన పూర్వకంగా అమలుపరిచాడు. శ్రామికవర్గ నియంతృత్వం స్థాపన లక్ష్యంగా పాలను కొనసాగించాడు శాసన కార్యనిర్వాహక న్యాయ శాఖలను క్రమబద్ధీకరించాడు రష్యాను సోవియట్ సోషలిస్టు యూనియన్ రిపబ్లిక్ గా తీర్చిదిద్దాడు. సోవియట్ రష్యాను ప్రపంచ దేశాల్లో ఒక అగ్రరాజ్యంగా నెలకొల్పాడు.ఇదిలా ఉండగా అత్యంత



సామ్రాజ్య కాంక్ష కలిగినటువంటి హిట్లర్ రెండవ ప్రపంచ యుద్ధంలో భాగంగా1941వ సంవత్సరం లో నాజీ దళాలను రష్యా భూభాగంలోకి పంపించాడు లక్షలాది మంది సైనికులు ఏం చుట్టుముట్టారు అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో స్టాలిన్ సమయస్ఫూర్తితో ధైర్యంతో వ్యవహరించి 1944వ సంవత్సరంలో సోవియట్ సరిహద్దుల నుంచి జర్మనీ హిట్లర్ యొక్క నాజీ దళాలను తరిమి కొట్టాడు అప్పటికే ముస్సోలినీ వధించబడిన వార్త విన్నా హిట్లర్ తనకి అటువంటి పరిస్థితి రాకూడదని ముందు జాగ్రత్తగా ఆత్మహత్య చేసుకొని మరణించాడు. ముస్సోలినీ అంతం తో ఫాసిస్టులు శకం, హిట్లర్ అంతం తో నాజీల శకం ముగిశాయి. మన ముందు తరాల వారి అనుభవాలు మనకు గుణపాఠాలు కావాలి. మనము నేర్చుకున్న పాఠాలు మన భవితవ్యాన్ని తీర్చిదిద్దాలి. యుద్ధం వద్దు శాంతి ముద్దు అని నినదించాలి. ఉగ్రవాద విష కోరాలనుండి బయట పడాలి. దేశ సమగ్రతకై కృషి చేయాలి. మనలో ఇంతటి ప్రేరణ నింపిన స్టాలిన్ 1953వ సంవత్సరంలో మార్చి 5 వ తేదీన మరణించారు.

# పోషకాల వాక్కాయ





పులుపూ, తీపీ కలగలిపిన వాక్కాయలు నేరుగా తిన్నా, కూరలూ రోటిపచ్చడీ చేసుకుని తీసుకున్నా ఆ రుచే వేరు. అంతేకాదు, వీటితో పోషకాలు కూడా అధికమే.వాక్కాయల్లో ఐరన్ అధికంగా లభిస్తుంది. రక్తహీనత ఉన్నవారూ గర్భిణులూ తింటే ఐరన్ లోపం దూరమవుతుంది. అలానే రక్తంలో వ్యర్థాలూ బయటకు వెళ్లిపోతాయి.వీటిలో సి-విటమిన్ సమృద్ధిగా దొరుకుతుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంతోపాటు శరీరంలో కొత్త కణజాలం వృద్ధికి తోడ్పడుతుంది. హృద్రోగాలను దూరం చేసి గుండె పనితీరును మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తుంది.నాలుగైదు కాయల్ని నేరుగా లేదంటే ఉప్పుతో కలిపి తీసుకుంటే మలబద్ధకం తగ్గుతుంది. అరుగుదలా బాగుంటుంది. జీర్ణాశయం పనితీరు మెరుగవుతుంది. మధుమేహం ఉన్నవారు తింటే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అదుపులోకి వస్తాయి.వాక్కాయలు దంతాలకు కూడా ఎంతో మేలు చేస్తాయి. వీటిని నమలడం వల్ల దంతాలు శుభ్రపడతాయి. చిగుళ్ల నుంచీ రక్తం కారడం తగ్గుతుంది.



**ఏడాదిలో 1400 గంటలు! :** ప్రసవమైన మొదటి ఏడాదిలో పిల్లల గురించి తల్లులు ఆందోళన పడే సమయం దాదాపు 1400 గంటలట. అమెరికాకు చెందిన ఎన్‌ఫామిల్ అనే సంస్థ 900 మంది తల్లుల్నీ, వంద మంది పిల్లల వైద్యనిపుణుల్నీ సంప్రదించి చేసిన సర్వేలో ఈ విషయం తేలింది. 1400 గంటల్లో ఈతరం తల్లులు 330 గంటలు గూగుల్‌లో పిల్లలకు సంబంధించిన రకరకాల సమస్యల గురించి వెతుకుతున్నారట. మరో 330 గంటలు తమ తల్లులకు లేదా ఇతర కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పిల్లల గురించి తమ ఆందోళనలు పంచుకుని సలహాలు అడుగుతున్నారట. మిగతా గంటల్లో వారి ఆహారం, జీర్ణం, ఏడుపు వంటి విషయాల గురించి ఆందోళన చెందుతున్నారని ఎన్‌ఫామిల్ సంస్థ తెలిపింది.

**జుట్టు పట్టులా...** కొందరి జుట్టు బాగా పొడిబారి ఎండుగడ్డిలా మారిపోతుంది. దువ్వినప్పుడు తెగిపోయి ఇబ్బందిగా కనిపిస్తుంది. అయితే ఈ సమస్యకి ఇంట్లోనే పరిష్కారముంది. అదెలాగంటే...లి మూడు చెంచాల చొప్పున తేనె, బాదం నూనె తీసుకుని మాడుకీ, జుట్టుకీ రాసుకుని కాసేపు మర్దన చేసుకోవాలి. గంటయ్యాక తలస్నానం చేసి కండిషనర్ పెట్టుకోవాలి. తరచూ ఈ విధంగా చేస్తుంటే జుట్టుకు తేమ అంది పట్టుకుచ్చులా మారుతుంది.లి కట్ట మెంతి కూరనూ, కొన్ని మందార ఆకుల్నీ తీసుకుని మిక్సీలో పేస్టులా చేసుకోవాలి. ఈ మిశ్రమానికి గుడ్డులోని తెల్లసొన కలిపి పూతలా రాసుకుని రెండు గంటలయ్యాక కడిగేసుకోవాలి.లి పావు కప్పు కలబంద గుజ్జుకు నాలుగు చెంచాల తేనె, రెండు గుడ్లలోని తెల్ల సొన కలిపి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు రాసి షవర్ క్యాప్ పెట్టుకుని గంటయ్యాక తలస్నానం చేయాలి. రెండు వారాలకోసారి ఇలా చేస్తుంటే జుట్టుకు తేమ అందుతుంది.

లి చిక్కగా కాచిన టీ డికాక్షన్‌తో మాడునీ, జుట్టునీ మర్దన చేసి గంటయ్యాక తలస్నానం చేయాలి. వారానికోసారి ఈ విధంగా చేస్తే ఎండుగడ్డిలా మారిన జుట్టు నిగనిగలాడుతుంది.

**అలా చూస్తే ప్రమాదమే!** అదే పనిగా ఫోన్ చూస్తూ కూర్చుంటే ఊబకాయం, మధుమేహం, గుండె సమస్యలూ, క్యాన్సర్లూ వచ్చే ప్రమాదముంటుందని చెబుతున్నారు కొలంబియాలోని సిమోన్ బోలివర్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు. పద్దెనిమిది నుంచి ఇరవై ఏళ్ల లోపున్న వెయ్యి మంది విద్యార్థులపైన ఈ అధ్యయనం చేశారు. విద్యార్థుల్లో 43 శాతం మంది లావుగా ఉన్నట్టూ, 26 శాతం మంది ఊబకాయం బారిన పడినట్టూ వారికి రోజుకు నాలుగు నుంచి ఐదు గంటలపాటు కదలకుండా కూర్చుని ఫోన్ చూసే అలవాటు ఉన్నట్టూ గుర్తించారు. అంతేకాదు, ఫోన్ చూస్తూ ఆకలి లేకపోయినా తీపి పదార్థాలూ, శీతలపానీయాలూ, ప్రాసెస్డ్‌ఫుడ్ ఎక్కువగా తీసుకుంటున్నారట. ఆ సమయంలో ఎంత తింటున్నారో, ఏం తింటున్నారో కూడా వారికి స్పృహ ఉండట్లేదట. వీటన్నిటితోపాటు శారీరక శ్రమ కూడా ఉండకపోవడంతో బరువుపెరుగుతున్నారనీ, ఈవిధమైన జీవన శైలి దీర్ఘకాలంగా కొనసాగితే మాత్రం తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కోక తప్పదనీ చెబుతున్నారు సిమోన్ బోలివర్ యూనివర్సిటీకి చెందిన మిరారీ మాంటిల్లా అనే పరిశోధకురాలు.



# మాదక ద్రవ్యాల నిర్మూలనకు అన్ని కళాశాలల్లో ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేయాలి

**విజయనగరం కలెక్టరు డా. బి.ఆర్.అంబేద్కర్,**

**మాదక ద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి: ఎస్పీ**

**టోల్ ఫ్రీ నంబరు 1972 పట్ల విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించిన కలెక్టరు**

**'సంకల్పం' కార్యక్రమంతో యువతకు అవగాహన కల్పిస్తున్నాము**



**విజయనగరం( ప్రశ్న న్యూస్ )** జిల్లాను గంజాయి రహితంగా మార్చేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టరు డా.బి.ఆర్.అంబేద్కర్ పిలుపునిచ్చారు. ఎస్పీ వకుల్ జిందల్, కలెక్టరు డా.బిఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో కో-ఆర్డినేషను కమిటీ ఎన్ సి ఓ ఆర్ డి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టరు డా. బిఆర్ అంబేద్కర్, ఎస్పీ వకుల్ జిందల్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు డా. బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ జిల్లాను గంజాయిరహితంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వలన కలిగే ఆసర్ధాలను ప్రజలకు వివరించి, వాటి దుష్ప్రభావాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబరు 1972 పట్ల అధికారులు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జిల్లాలోగల అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్, కళాశాలలు, ఇంజనీరింగు, మెడికల్ కాలేజీలు, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలల్లో విద్యార్థులకు 'సంకల్పం' కార్యక్రమంతో డ్రగ్స్ వినియోగం, వాటి వలన కలిగే దుష్ప్రభావాలను ప్రచారం చేయాలన్నారు. ప్రతీ రోజూ ప్రార్ధన నిర్వహించే సమయంలో ఉపాధ్యాయులు 10 నిమషాల పాటు డ్రగ్స్ గురించి చర్చను నిర్వహించాలన్నారు. అంతేకాకుండా, డ్రగ్స్ గురించిన సమాచారంను అందించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన డ్రాప్ బాక్సులను విద్యాసంస్థలో ఏర్పాటు చేయాలన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వ ఆదేశాలతో వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలో ఈగల్ బృందాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ వినియోగం వలన కలిగే అనర్ధాలను యువతకు, విద్యార్ధులకు వివరించేందుకు ప్రత్యేకంగా కరపత్రాలను ముద్రించి, పంపిణీ చేయాలని స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారులను ఆదేశించారు. డీ-అడిక్షను సెంటరు పూర్తి స్థాయిలో పని చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలను రూపొందించి, నివేదించాలని, వెంటనే అవసరమైన మౌళిక వసతులను, నియామకాలను చేపడతామన్నారు. మందుల షాపుల్లో విక్రయిస్తున్న డ్రగ్స్ను నియంత్రించేందుకు పోలీసు, డ్రగ్స్ డిపార్టు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని అధికారులను కలెక్టరు డా. బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా గంజాయి సాగు లేదన్నారు. సరిహద్దు జిల్లాలైన ఎఎస్ఆర్, ఒడిస్సా, చతిస్గడ్, రాష్ట్రాల నుండి గంజాయి రవాణ జరుగుతుందని, అక్రమ రవాణను కట్టడి చేసేందుకు జిల్లాలో నిరంతరం పని చేసేందుకు ఐదు పోలీసు చెక్ పోస్టులను ఏర్పాటు చేసామన్నారు. వీటితోపాటు ఆకస్మికంగా డైనమిక్ వాహన తనిఖీలను 10 ప్రాంతాల్లో ప్రతీ రోజూ నిర్వహిస్తున్నామన్నారు. గత సం. కంటే గంజాయి అక్రమ రవాణను నియంత్రిస్తూ, 139శాతం అధికంగా ఎన్ఫోర్సుమెంటు కేసులను పెట్టామన్నారు. గంజాయి అక్రమ రవాణకు పాల్పడుతున్న 32మంది అంతరాష్ట్ర నిందితులను, 19మంది అంతర జిల్లా నిందితులను అరెస్టు చేసామన్నారు. గంజాయి వ్యాపారంతో ఆస్తులను కూడబెట్టిన నిందితుడికి చెందిన రూ.1.96 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసామన్నారు. సంకల్పం పేరుతో విద్యార్థులు, యువతను చైతన్యపర్చేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా సంకల్ప రథంతో వీడియోలను ప్రదర్శించి, మాదక ద్రవాలకు దూరం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లాలో 1,18,000 మంది విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. 1942చోట్ల జిల్లాలో సంకల్పం కార్యక్రమాలను నిర్వహించామన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన యువతకు స్వస్థత చేకూర్చేందుకు డీ-అడిక్షన్ సెంటర్స్ పూర్తి స్థాయిలో పని చేసే విధంగా చర్యలు చేపట్టాలని, ఇతర శాఖలు కూడా సమన్వయంతో పని చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ కోరారు.

జిల్లా పోలీసుశాఖ చేపట్టిన కార్యక్రమాలు, ప్రగతిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పవర్ పాయింట్ ప్రెజెంటేషను ద్వారా వివరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిఆర్డీఓ శ్రీనివాసరావు, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్య రెడ్డి, ఆర్డీఓలు, వైద్య, ఆర్టీఎ, ఆర్టీసి, మెరైన్, జిఆర్పి, ఫారెస్టు, అగ్రికల్చర్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయ కార్యదర్శులు పని వేళల్లో సచివాలయంలో ఉండాలి

**అనుమతి లేకుండా గైర్హాజరైతే చర్యలు**

**సచివాలయాల ఆకస్మిక తనిఖీల్లో కార్యదర్శుల పనితీరు పై కమిషనర్ ఆగ్రహం**

**విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులపై చర్యలు తప్పవు**

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**




**గుంటూరు (ప్రశ్న న్యూస్ )** నగరంలోని వార్డ్ సచివాలయ కార్యదర్శులు తప్పనిసరిగా సమయ పాలన పాటిస్తూ, పని వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ జవాబుదారీదనంతో ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తప్పవని కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ శ్యామల నగర్ లోని 99, 100, 101, 102, 103, 104 వార్డ్ సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేశారు. కమిషనర్ తొలుత హాజరు రిజిస్టర్లు తనిఖీ చేసి సచివాలయ కార్యదర్శుల హాజరు సక్రమంగా లేకపోవడం, పని వేళల్లో మూవ్మెంట్ రిజిస్టర్ లో నోట్ చేయకుండా వెళ్ళడం గమనించి, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుండి వార్డ్ సచివాలయాలు ఆకస్మిక తనిఖీలు చేస్తామని, కార్యదర్శులు ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించకుంటే చర్యలు తప్పవన్నారు. కార్యదర్శులు స్థానిక సమస్యలు గుర్తించి, వాటి పరిష్కారానికి సచివాలయం పరిధిలోనే చర్యలు తీసుకోవాలని, అప్పుడే సిబ్బంది స్థానికులకు సత్సంబంధాలు ఉంటాయన్నారు. అలాగే ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు సచివాలయంలో కార్యదర్శులు అందరూ అందుబాటులో ఉండి, ప్రజల నుండి అందే అర్జీలను తీసుకోవాలన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో ప్రజల సర్వీస్ రిక్వస్ట్ లు పెరగాలన్నారు. వివిధ ప్రభుత్వ సర్వీసులు, సర్వేలు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. సచివాలయం పరిధిలో ఇంటి, కుళాయి పన్నులను నూరు శాతం వసూళ్లు చేయడంలో కార్యదర్శులు సంయుక్త కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి కార్యదర్శి తమ విభాగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. పర్యటనలో డిప్యూటీ కమిషనర్ పి.శ్రీనివాసరావు, నోడల్ అధికారి లీలారాణి, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నూతన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి పరిశ్రమల అభివృద్ధికి కృషి

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి**

**- నూతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి**

**- ఎంఎస్ఎంఈ సర్వేను వేగవంతంగా పూర్తి చేయండి**

**- కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల( ప్రశ్న న్యూస్)** ఉపాధి అవకాశాలు కల్పించే నూతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమలు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ సింగిల్ డెస్క్ విధానం కింద ఉపాధి అవకాశాలు సృష్టించే పారిశ్రామిక రంగ అభివృద్ధికి ముందుకొచ్చే నూతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి నూతన పరిశ్రమల ఏర్పాటుకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత మూడు నెలల కాలంలో నూతన పరిశ్రమలకు 13 దరఖాస్తులు రాగా సింగిల్ డెస్క్ విధానంలో 8 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశామని, పరిశీలనలో వున్న 5 పరిశ్రమల అనుమతులకు సంబంధించి నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకోవాలని పర్యావరణ, ఫ్యాక్టరీస్, అగ్నిమాపక శాఖాధికారులను ఆదేశించారు. ఉత్పాదన, సేవా రంగాల్లోని 18 యూనిట్లకు 0.72 కోట్ల విలువైన రాయితీ ప్రయోజనాల జారీకి కమిటీ ఆమోదం తెలిపింది. పెండింగ్ లో ఉన్న 22వేల యూనిట్ల ఎమ్ఎస్ఎమ్ఈ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఆదేశించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రభుత్వానికి సిఫారసు చేయాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ జవహర్ బాబు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, జిల్లా నైపుణ అభివృద్ధి అధికారి శ్రీకాంత్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కిషోర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ అవగాహన సదస్సు పాల్గొన్న ఎస్పీ సతీష్ కుమార్



**గుంటూరు( ప్రశ్న న్యూస్)** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మణిపాల్ హాస్పిటల్స్, తాడేపల్లి వారు నిర్వహించిన క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు కలిసి పాల్గొన్న ఎస్పీ. సతీష్ కుమార్. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సంధర్భంగా మణిపాల్ హాస్పిటల్, తాడేపల్లి వారు క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి, క్యాన్సర్ బారిన పడినవారు దానిని ధైర్యంగా ఎదుర్కొని, తిరిగి సాధారణ జీవితాన్ని గడపడానికి అవసరం అయ్యే సలహాలను సూచనలను అందించడానికి ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి నివారణ, గుర్తింపు చికిత్స గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి మణిపాల్ హాస్పిటల్స్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం. క్యాన్సర్ వ్యాధి ఎంతో మందిని ప్రభావితం చేస్తోంది. అయితే వ్యాధిని ముందుగా గుర్తించడం, అవగాహన పెంపొందించడం ద్వారా రోగి ప్రాణాలను రక్షించవచ్చు. ఎంతోమంది ప్రముఖులు కూడా ఈ క్యాన్సర్ బారిన పడి కోలుకొని తమను తాము నిరూపించుకొని సమాజంలో సాధారణ జీవితాన్ని గడుపుతున్నారు. ఈ క్యాన్సర్ వ్యాధికి మెరుగైన చికిత్సతో పాటు మనోధైర్యం చాలా ప్రాముఖ్యం. కావున సమాజానికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరం. సరైన సమయం, సరైన మార్గదర్శకత్వం, సరైన చికిత్స ప్రదేశం అనేవి క్యాన్సర్ వ్యాధిని ఎదుర్కొనే ఆయుధాలు 2025 ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ ఒక ఇతివృత్తం యునైటెడ్ బై యూనిక్ అనే థీమ్ ఈ కార్యక్రమం, క్యాన్సర్ వ్యతిరేక పోరాటంలో సమాజం ఏకతాటిపైకి రావాల్సిన అవసరాన్ని స్పష్టం చేసిందని, క్యాన్సర్ పై అవగాహన పెంచడం, తొందరగా గుర్తించి చికిత్స అందించడం, అధునాతన చికిత్సా విధానాలను ప్రోత్సహించడం వంటి విషయాలపై ప్రజలకు అవగాహనా కల్పించడమే లక్ష్యంగా చేసుకుని కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పై అవగాహన పెంచుకుని, పరీక్షలు చేయించుకుని, ఈ మహమ్మారిని ఎదుర్కొనే పోరాటంలో భాగస్వాములు కావాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు,విజయవాడ నగర పోలీస్ కమిషనర్ , మణిపాల్ హాస్పిటల్స్ నిర్వాహకులు, ప్రముఖ ఆంకాలజీ నిపుణులు, క్యాన్సర్ నుంచి కోలుకున్న రోగులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సురక్ష మీ కుటుంబానికి రక్ష

**హెల్మెంట్ ధరించండి నీ తల్లిదండ్రుల ఆనందాన్ని పంచుకోండి**

**పోలీసు వారి అవగాహన సదస్సు**




**ఇబ్రహీంపట్నం (ప్రశ్న న్యూస్)** నిమ్రా దంత వైద్య కళాశాల విద్యార్థులకు పోలీస్ కమిషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు, ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ ఆరుమిల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఏ డీ సి పి జి రామ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ డీ సి పి జి రామ కృష్ణ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాల న్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఆరుమిల్లి చంద్ర శేఖర్ మాట్లాడుతూ అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదా లకు గురయ్యే అవకాశం ఉందన్నారు. రాంగ్ రూట్ లోను, ట్రిపుల్ డ్రైవింగ్ చేయరాదని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానలు విధిస్తామని తెలిపారు.నేటి సమాజంలో పెరుగుతున్న ఆధుని కతతోపాటు సైబర్ క్రైంలు, మోసాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. అందరు సురక్షంగా చదువు పూర్తి చేసుకొని డాక్టర్లు గా జీవితాల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ జి ఫణీంద్ర ,ట్రాఫిక్ ఆర్ ఎస్సై బి లక్ష్మణ రావు, కాలేజీ సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించండి

**జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్**




**నంద్యాల( ప్రశ్న న్యూస్)** ప్రతిరోజు 25 ఎకరాలకు మించకుండా రీసర్వే పనులు జరిగేలా రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ ఆదేశించారు. మంగళవారం పాణ్యం మండలం, గగ్గటూరు గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనుల గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ మండలాల్లో జరుగుతున్న రీ సర్వే పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు 25 ఎకరాలకు మించకుండా రీసర్వే పనుల గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను పరిశీలిస్తూ విస్తీర్ణ కొలతలు అడిగి తెలుసుకుంటూ మార్పులు లేకుండా రికార్డుల్లో వున్న మేరకు సర్వే పనులు చేపట్టాలన్నారు. గ్రామ సరిహద్దు స్థిరీకరణ, స్టోన్ ప్లాంటేషన్ తదితర పనులు కూడా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్లో ఉన్న మ్యుటేషన్ కరెక్షన్స్, మ్యుటేషన్ ట్రాన్సయాక్షన్స్ డేటా ఎంట్రీ కూడ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం పాణ్యం మండలం గగ్గటూరు గ్రామంలో డ్రాగన్ ఫ్రూట్స్ సాగుచేస్తున్న రైతు మిద్దె హుస్సేన్ పొలాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలిస్తూ పంట దిగుబడి, ఖర్చు, మార్కెటింగ్, సబ్సిడీ విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసీల్దార్, గ్రామ సర్పంచ్, తదితరులు జేసీ వెంట పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో ఉర్దూ పాఠశాలల పనివేళలు మార్పు: మంత్రి ఫరూక్

**ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు**

**ఈ నెల 30 తేదీ వరకు అనుమతి**

**సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మైనారిటీ మంత్రి ఫరూక్**




**అమరావతి( ప్రశ్న న్యూస్ )** రంజాన్ మాసంలో రాష్ట్రంలోని ఉర్దూ పాఠశాలలకు పని వేళల మార్పు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ మేరకు అమరావతిలో మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రంజాన్ పవిత్ర మాసంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ముస్లిం ఉద్యోగులందరూ సాయంత్రం పనివేళల ముగింపు కంటే ఒక గంట సమయం ముందుగానే బయటకు వెళ్లేందుకు అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం గత నెలాఖరులోనే ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే 3 తేదీ నుంచి 30 తేదీ వరకు ఉర్దూ విద్యాబోధన పాఠశాలల పని వేళలను మార్పు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు, తదితర సంస్థల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు మార్పు చేశామన్నారు. రాష్ట్రంలోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు,ఉర్దూ మీడియం సమాంతర విభాగం మరియు ఉర్దూ మీడియం డైట్ కళాశాలలకు పనివేళల్ల మార్పు వర్తిస్తుందని తెలిపారు. రంజాన్ మాసంలో ప్రభుత్వ శాఖల్లో పని చేసే ముస్లిం ఉద్యోగులు మతపరమైన ఆచారాలు నిర్వహించుకోవడానికి ఒక గంట ముందుగా బయటకు వెళ్లేందుకు అనుమతించే నిర్ణయం మరియు ఉర్దూ పాఠశాలల పని వేళల మార్పు పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుక ముస్లిమ్ సమాజం మరియు తన తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# మానవ మనుగడకు ప్రతి ప్రక్రియలో సైన్స్ మూలాధారం

**- ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు : రాజారత్నం**

**- ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సైన్స్ ఎగ్జిబిషన్**



**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** జాతీయ సైన్స్ దినోత్సవం లో భాగంగా మంగళవారం వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. సైన్స్ ఎగ్జిబిషన్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం ప్రారంభించి,అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ మనుగడతో పాటుగా, ప్రతి ప్రక్రియలో సైన్స్ మూలాధారమన్నారు. ఈ సందర్భంగా సైన్స్ ఆధారంగా పనిచేసే విద్యార్థులు తయారుచేసిన వివిధ పరికరాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు కట్టా రవీందర్, జ్యోతి, శ్రీలత, ఉపాధ్యాయులు మల్లేశం, కోటేశ్వర్, శిరోమణి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# బర్డ్ ఫ్లూ వ్యాధి గురించి భయం లేదు.

**జిల్లా పశు వైద్య మరియు**

**పశు సంవర్ధక శాఖ అధికారి మెదక్ జిల్లా ఎస్ వెంకటయ్య**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** బర్డ్ ఫ్లూ అనే వ్యాధి ఎవియాన్ ఇన్ఫ్లుఎంజ అను వైరస్ ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఇది వలస పక్షుల ద్వారా పకులకు మాత్రమే కాకుండా జంతువులకు మనుషులకు సోకుతుంది. ఇ వ్యాధి %నూచీ×% పక్షులలో షోకి ప్రాణాంతక వ్యాధి. ఇది పశులలో సోకిన పది రోజుల పాటు లాలజలములో, విసర్జక వ్యర్థములలో వైరస్ రూపంలో ఉంటుంది. ఇ వ్యాధి సోకిన కోళ్లలో తీవ్రమైన శ్వాసకోశ ఇబ్బందులు, శ్వాస ఆడకపోవడం, జ్వరం, దగ్గు,కండరాల నొప్పులు మరియు విరేచనాలు వంటి లక్షణాలతో మరణిస్తాయి. ఇ వైరస్ గాలి ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఇ వ్యాధి. మనుషులకు సులభంగా వ్యాపించదు. వ్యాధి సోకిన కోళ్లత సన్నిహితంగా ఉన్న ఎడల వ్యాధి బారిన పడతారు. ఇ వ్యాధి సోకిన కోళ్ళ యొక్క పచ్చి గుడ్డును కాని చికెన్ కాని తీసుకోవడం వలన వ్యాధి సోక ప్రమాదం ఉంది. కావున గుడ్డును మరియు చికెన్ ను 75 డీగ్రీల సెంటీగ్రేడ్ పైన ఉష్ణోగ్రత వద్ద ఉడికించడం వలన వైరస్ చనిపోతుంది కావున అట్టి ఉష్ణోగ్రత వద్ద ఉడికించి నిరభ్యంతరంగా తినవచ్చు. ఈ మధ్య కాలంలో జిల్లాలో కొల్చారం మండలం నాయిని జలాలపురం గ్రామంలో మరియు టేక్మల్ మండల ఏల్లుపేట్ గ్రామంలో 3 రోజుల నుండి దాణా మరియు నీళ అందిచాకపోవడం మూలాన తీవ్రమైన దాణా కొరత వలన కోళ్లలో రోగ నిరోదక శక్తి తగ్గటం వలన కొక్కర రోగం మరియు కాక్సిడియోసిస్ వలన మృతి చెందినివని ప్రాదమికంగా నిర్ధారించడం జరిగినది. అట్టి కోళ్ళ రక్త నమూనాలను ల్యాబ్ కు పంపించడం జరిగినది.కోళ్లతో సన్నిహితంగా ఉండి పౌల్ట్రీ రైదులు చేతులకు గ్లాసులు మాస్కులు లేకుండా జబ్బు చేసిన కొల్లను గాని చనిపోయిన కోళ్లను గాని తాకరాదు. 20 నుండి 30 సేకన్లు పాటు చేతులను సబ్బుతో గాని సానిటైజర్ తో గానీ శుభ్రపరచుకోవాలి. షెడ్ చుట్టూ సున్నము బ్లీచింగ్ పౌడర్ చల్లాలి. షెడ్ లోపల సానిటైజర్ ఉపయోగించాలి. హఠత్తుగా కోళ్ళు మరణాలు సంభవించినచో జనవాస ప్రాంతాలలో గాని బహిరంగ ప్రాంతాలలో సడవేయరాడు. 6 పీట్ ల గొయ్యి తీసి సున్నము బ్లీచింగ్ పౌడర్ చల్లి పాతిపెట్టాలి లేదా కాల్చివేయాలి. పెడ్ లోపలకి కొత్త వ్యక్తులను మరియు దాణా, గుడ్లను రవాణా చేసే వాహనన్ని అనుమతించరాదు .షెడ్ లోపల ప్రదేశంను సోడియం హైపోక్లోరైడ్ లేదా పార్మాలిన్ ద్రావణంతో శుభ్రపరచుకోవాలి. గుడ్డును మరియు చికెన్ ను 70 డిగ్రీల సెంటీగ్రేడ్ సైన ఉష్ణోగ్రత వద్ద ఉడికించి నిరభ్యంతరంగా తినవచ్చు. అని తెలిపారు.

## ప్రజల భాగస్వామ్యం తోనే

# పరిసరాల పరిశుభ్రత సాధ్యం: గొట్టిపాటి లక్ష్మి

## స్వచ్ఛ కార్పొరేషన్ ద్వారా ట్రాక్టర్లను పంపిణీ

**దర్శి (ప్రశ్న న్యూస్ )** నియోజకవర్గం, తాళ్లూరు మండల కేంద్రం, తాళ్లూరు మండల పరిషత్ కార్యాలయం నందు స్వచ్ఛ కార్పొరేషన్ ద్వారా మంజూరైన నాలుగు గ్రామ పంచాయతీ లకు చెత్త తరలింపు ట్రాక్టర్లను మంగళవారం దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్. గొట్టిపాటి లక్ష్మీ చేతుల మీదుగా శివరాంపురం, నాగమ్మట్లపాలెం, బుద్ధికోరుపాడు, లక్కవరం గ్రామ పంచాయతీ లకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్. గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ మన ఊరు మనం బాగు చేసుకుందాం అనే చైతన్యం ప్రతి ఒక్కరిలో రేకెత్తించే కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనల లో భాగంగా మంత్రి నారాయణ నిర్వహణలో చేయి చేయి కలుపుదాం మన ఊరు మనం శుభ్రం చేసుకుందాం అనే కార్యక్రమాన్ని చేపట్టాం. ప్రతినెల మూడవ శనివారం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం అంతేకాక మండల కేంద్రాలు పెద్ద పెద్ద గ్రామాలలో కూడా చెత్తను పేరుకుపోనికుండా చెత్త తరలింపు ట్రాక్టర్లను స్వచ్ఛ కార్పోరేషన్ మిషన్ ద్వారా ఉచితంగా అందజేస్తున్నాం. ప్రతి గ్రామాన్ని యూనిట్ గా తీసుకొని మన ఊరు మనం బాగు చేసుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం అని అన్నారు. గత వారంలో దర్శి పట్టణంలో ఒక మహోన్నత కార్యక్రమాన్ని చేపట్టి పార్కు అభివృద్ధి చేసి చూపించాం. ప్రజా భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున స్వచ్ఛంద సంస్థలు ప్రజలు తరలివచ్చి పార్కు బాగు చేసుకునే కార్యక్రమంలో ప్రజాలు భాగస్వాములు కావటం నాకెంతో స్ఫూర్తినిచ్చింది అని అన్నారు.అదే స్ఫూర్తితో ప్రతి గ్రామంలో యువత మహిళలు స్వచ్ఛంద సంస్థలు మన ఊరు మన బాగు చేసుకుందాం అనే కార్యక్రమానికి ముందుకు రావాలని డాక్టర్ లక్ష్మీ పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేసే మంచి కార్యక్రమాలకు మనమందరం చేదోడువాదోడుగా నిలవాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చే ఈ చెత్త తరలింపు ట్రాక్టర్లను సక్రమంగా సద్వినియోగం చేసుకొని ప్రతి గ్రామం క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చుకోవాలని తద్వారా పరిసరాలు పరిశుభ్రమై ప్రజా ఆరోగ్యానికి దోహదపడుతుందని ఆమె కోరారు. డాక్టర్ గా పరిశుభ్రం ద్వారానే ఆరోగ్యం సాధ్యమవుతుందని అన్నారు. దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చుకునేందుకు ప్రజలందరూ భాగస్వామ్యం అవసరమని కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఎనిమిది నెలల కాలంలో అనేక ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి నిరుద్యోగ యువతకు ఊతమిస్తూ ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణానికి బాటలు వేస్తున్నామని డాక్టర్ లక్ష్మీ ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. లక్ష్మీ తో పాటు టిడిపి యువ నాయకులు డాక్టర్. కడియాల లలిత్ సాగర్ , మండల ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు , మండల టిడిపి అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి , మండల ఇంచార్జ్ ఎంపీడీవో హనుమంత రావు , ఎమ్మార్వో. ఇమ్మనీయులు, ఆయా పంచాయతీల సెక్రటరీలు తదితర అధికారులు, నాయకులు ఉన్నారు. నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు శాగం కొండారెడ్డి, మానం రమేష్ బాబు, మేడగం వెంకటేశ్వర రెడ్డి, పిన్నిక రమేష్ బాబు, ఇడమకంట శ్రీనివాస రెడ్డి, కైపు రామకోటిరెడ్డి, వల్లభనేని సుబ్బయ్య, రాచకొండ వెంకట్రావు,



కైపు నాగార్జున రెడ్డి, గొల్లపూడి వేణుబాబు తురకపాలెం సర్పంచ్, కొర్రపాటివారిపాలెం సర్పంచ్ కొర్రపాటి శ్రీదేవి - రామయ్య, తదితర నాయకులు, మహిళలు, మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సాగునీటి నిర్వహణ సమర్ధవంతంగా అమలు చేయడంలో పటిష్ట చర్యలు చేపటాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )** మంగళవారం కూల్చారం మండల వరిగుంతం గ్రామంలో రైతులతో వరి పంటను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి నీటిపారుదలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వేసవికాలంలో వరి పంటకు నీటిపారుదల శాఖ ద్వారా నిర్దేశించబడిన ఆయకట్టుకు సాగునీరు చివరి ఆయకట్టు వరకు అందుతుందని తెలిపారు.. ప్రస్తుతం అయితే వరి పంటకు నీటి కొరత లేదని పేర్కొన్నారు. రైతులకు సాగునీరు సరఫరా పై అవసరమైన సహాయాన్ని అందిస్తున్నట్లు ముఖ్యంగా నీటి నిర్వహణ, మోటార్లకు నిరంతర విద్యుత్ సరఫరా వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు.అవసరం ఉన్న మేరకు మాత్రమే భూగర్భ జలాలు ఉపయోగించాలని అందుకు వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుని భూగర్భ జలాలను పొదుపుగా ఉపయోగించాలని చెప్పారు.ఎండకాలంలో పంటలను రక్షించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందని దానికనుగుణంగా పని చేయాల్సిన అవసరం ఉన్నదని కలెక్టర్ వ్యవసాయ అధికారులకు అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కపేట రిజర్వాయర్ కు నీరు విడుదల

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో**

**మిడ్ మానేర్ నుంచి మల్కపేట రిజర్వాయర్ కు నీటి పంపింగ్**

**- హర్షం వ్యక్తం చేస్తున్నరైతులు**



**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయిని పల్లి మండలంలోని మిడ్ మానేరు ప్రాజెక్ట్ నుండి కోనరావుపేట మండలం, మల్కపేట రిజర్వాయర్ కు అధికారులు మంగళవారం



నీటిని విడుదల చేశారు. రైతులకు నీటి విడుదల కోసం ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి లు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో మాట్లాడి అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తూ, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రత్యేక చొరవతో రైతులకు సాగునీటిని రైతులకు విడుదల చేయడం జరిగింది. కాగా మల్కపేట రిజర్వాయర్ కి నీటిని విడుదల చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నారీ లోకం శక్తి మహోన్నతమైనది

**- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

**- మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**



**దర్శి (ప్రశ్న న్యూస్ )** మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని ఇంకా అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షించారు . మహిళా డాక్టర్లు సమాజంలో గౌరవప్రదంగా ఉన్నారన్నారు డాక్టర్లను చూస్తే మహిళలే ఎక్కువమంది వైద్య వృత్తి వైపు పయనిస్తున్నారన్నారు. సాఫ్ట్వేర్ రంగంలో ఇతర సాంకేతిక రంగాలలో మహిళలు పురుషులతో పోటీపడి ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్నారు క్రీడలలో పీవీ సింధు వంటి అనేకమంది ప్రపంచంలో గుర్తింపు పొందారన్నారు. కూటమి ప్రభుత్వం కూడా మహిళల ఆర్థిక అభివృద్ధికి వారి నైపుణ్యతకు ఎంతో సహకరిస్తుంది అన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇస్తూ వారిని ఆర్థిక శక్తిగా ఎదిగే విధంగా కుటుంబంలో మహిళల గౌరవాన్ని పెంచేందుకు కృషి జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మహిళా శిశు సంక్షేమ శాఖ గుమ్మడి సంధ్యారాణి కృషితో మహిళల అభివృద్ధికి అనేక పథకాలను ముందుకు తీసుకెళ్లగలుగుతున్నాం అని అన్నారు. మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వపరంగా అండదండగా ఉంటున్నాం కూటమి ప్రభుత్వం మహిళల భద్రత రక్షణ తోపాటు ఆర్థిక అభివృద్ధికి నైపుణ్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వివరించారు.

# జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యాన్ని నివారించండి

**కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల (ప్రశ్న న్యూస్ )** జనన మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం లేకుండా నిర్ణీత కాల వ్యవధిలోగా అందచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజకుమారి వైద్యాధికారులు, మున్సిపల్ కమీషనర్లు, పంచాయతీ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జనన మరణ పత్రాల జారీపై ఇంటర్ డిపార్ట్మెంట్ కమిటీ సమావేశాన్ని సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యాన్ని నివారించి నిర్ణీత కాల వ్యవధిలోగా అందజేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బిడ్డ పుట్టిన తర్వాత 21 రోజుల వ్యవధిలోపు డెలివరీ అయిన ఆసుపత్రిలోనే మెడికల్ ఆఫీసర్ నుండి పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులలో డెలివరీ అయిన కేసులు గ్యాప్ లేకుండా నిర్ణీత సమయంలోగా అప్లోడ్ చేసినందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను సూచించారు. గ్రామాల్లో పంచాయితీ సెక్రటరీలతో హోమ్ డెలివరీలు, రిజిస్ట్రేషన్ నమోదులపై సమగ్ర సర్వే నిర్వహించి అప్డేట్ చేయాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ఫారాలను ఆయా సచివాలయాల సెక్రటరీలకు స్వాధీనం చేయాలన్నారు. డివిజన్, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి జనన, మరణ రిజిస్ట్రేషన్, ధ్రువపత్రాల జారీపై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. జనన, మరణ రికార్డులు సంబంధిత కార్యాలయాల్లో ఉండడంతో పాటు సచివాలయాల్లో కూడా అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జనన మరణ ధ్రువీకరణ పత్రాల జారీపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు డిస్ప్లే బోర్డులను ముఖ్య కూడలి ప్రదేశాలు, ప్రధాన కార్యాలయాల్లో ప్రదర్శించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెఓ డా.వెంకటరమణ, డిసిహెచ్ఎస్ జఫరూళ్ళ, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపర్డెంట్ జిలాని, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, డిపిఓ జమీవుల్లా, స్టాటిస్టికల్ అధికారి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ కొమురయ్య గెలుపుతో

# రాష్ట్రంలో భాజపా గెలుపు షురూ

**- రానున్న ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరడం తథ్యం**

**- భాజపా పట్టణాధ్యక్షులు : రాపల్లి శ్రీధర్**



**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** ఉపాధ్యాయుల శాసనమండలి ఎన్నికల్లో ఎమ్మెల్సీ గా ఘన విజయం సాధించిన మల్కా కొమురయ్య గెలుపు నేపథ్యంలో మంగళవారం వేములవాడ పట్టణ భారతీయ జనతా పార్టీ శ్రేణులు భాజపా మాజీ జిల్లాధ్యక్షులు ప్రతాప రామకృష్ణ సారథ్యంలో టపాసులు కాల్చి,మిఠాయిలు పంచి ఘనంగా సంబురాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా భాజపా పట్టణాధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ గా కొమురయ్య గెలుపుతో తెలంగాణ రాష్ట్రం లో గెలుపుకు నాంది అని అన్నారు. ఆయన గెలుపు కోసం కృషి చేసిన ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, రానున్న ఎన్నికల్లో భాజపా కాషాయ జెండా ఎగరడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

అనంతరం ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ఎమ్మెల్సీగా కొమురయ్య గెలుపుతో రాష్ట్రంలో భాజపా గెలుపు దిశగా శుభ పరిణామం అని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కేంద్రహోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ గత 15 రోజులు గా కరీంనగర్ లోనే ఉంటూ కాషాయ దండును దిశానిర్దేశం చేస్తూ భాజపా గెలుపుకు బాటలు వేయడం జరుగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లిఖార్జున్, ఎస్పీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సంటి మహేష్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కృష్ణస్వామి, మహిళా మోర్చా అధ్యక్షురాలు రాధిక, వైభవ్ బాలరాజు, పిన్నింటి హన్మండ్లు, గుడిసె మనోజ్, మైలారం శీను, జవ్వాజి శేఖర్, సగ్గు రాహుల్, నామాల శేఖర్, బోనాల శివ, నేరెళ్ల సాయి, బిల్ల కృష్ణహరి, బుర్ర మనీష్, తడుక రాజు, అన్నం నర్సయ్య, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో పాల్గొన్న బండి రమేష్



**కూకట్పల్లి (ప్రశ్న న్యూస్)** బాలనగర్ చెరబండ రాజు కాలనీలో వెలసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సంకట హర గణపతి సహిత విజయ దుర్గ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం గత మూడు రోజులుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బండి రమేష్ గుడి కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి , లక్ష్మయ్య ,పుష్ప రెడ్డి , కుక్కల రమేష్ , మాదిరెడ్డి యుగేందర్ రెడ్డి, రాజేందర్, ఆకుల నరేందర్ ,కిట్టు, అనిల్, అస్లాం, అజాజ్, స్థానిక మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా సీనియర్ నేత
# ధరణికోట రామారావు కి ఘన నివాళి

**నివాళులర్పించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు.**



**ఇబ్రహీంపట్నం (ప్రశ్న న్యూస్ )** కొండపల్లి మున్సిపాలిటీకి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ధరణికోట శ్రీనివాసరావు తండ్రి అయిన ధరణికోట రామారావు ఇటీవల మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం కొండపల్లి మున్సిపాలిటీలోని రామారావు నివాసానికి వెళ్లారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్ధించారు. ధరణికోట శ్రీనివాసరావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. రామారావు మృతి పార్టీకి తీరని లోటు అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# క్లస్టర్ ఉమ్మడి మండల స్థాయి
# బ్యాంకర్ల కమిటీ సమావేశం

**- డీఆర్‌డీఏప్రాజెక్టు డైరెక్టర్**



**నంద్యాల (ప్రశ్న న్యూస్ )** క్లస్టర్‌కు ఉమ్మడి మండల స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం నిర్వహించారు. బీసీ కార్పొరేషన్ రుణాల అమలు మార్గదర్శకాలపై ఈడీ బీసీ కార్పొరేషన్ చర్చించింది. జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల కోసం ఎస్‌హెచ్‌జి మహిళా రుణాలు, ఇండివిడ్యువల్ ఉమెన్ లీడ్ ఎంటర్‌ప్రైజెస్ గ్రౌండింగ్‌కు సహకరించాలని పిడి డిఆర్‌డిఏ అన్ని బ్యాంకు మేనేజర్‌లను అభ్యర్థించారు. శ్రీ చంద్ర శేఖర్ సర్, పీఎం ఈజీపి, పి ఎమ్ ఎఫ్ ఎం ఈ ఎమ్మెస్ ఎం ఇ,, పి యం విశ్వకర్మ రుణాలను మార్చి 06లోపు పొడిగించాలని ఐపీఓ డి ఐ సి బ్యాంకులను అభ్యర్థించింది. బీసీ కార్పొరేషన్ రుణాల అమలుకు సంబంధించి ఎంపీడీఓలందరూ బ్రాంచి మేనేజర్లతో చర్చించారు. ఈ కార్యక్రమంలోప్రాజెక్టు డైరెక్టర్‌ప్రాజెక్టు డైరెక్టర్ డీఆర్‌డీఏ (వైబీ శ్రీధర్‌రెడ్డి), లీడ్ జిల్లా మేనేజర్ నంద్యాల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బీసీ కార్పొరేషన్ ఈడీ, మున్సిపల్ కమిషనర్ వీ దాస్, నంద్యాల, మహానంది, బండిఆత్మకూర్, గడివేముల ఎంపీడీఓలు, పై మండలాల బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

## ఎండీఎం నిర్వాహకుల పొట్ట కొట్టొద్దు:సిఐటియు




**శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్ )** ఏఎంపుత్తూరు నుంచి మధ్యాహ్న భోజనం పథకాన్ని నిర్వహిస్తున్న డ్వాక్రా మహిళల పొట్ట కొట్టొద్దని సిఐటియు నాయకులు సూచించారు. బాధిత డ్వాక్రా మహిళలతో కలిసి స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద మంగళవారం సిఐటియు నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య మాట్లాడుతూ ఏఎంపుత్తూరు వేదికగా 20 మంది డ్వాక్రా మహిళలు పట్టణవ్యాప్తంగా 14 ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలకు మధ్యాహ్న భోజనాన్ని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. 2015లో అప్పటి మంత్రిగా ఉన్న బొజ్జల గోపలకృష్ణారెడ్డి వీరిని సిఫార్సు చేసినట్లు గుర్తు చేశారు. అయితే గత పదేళ్లుగా ఎలాంటి రాజీలేకుండా ఎండీఎం నిర్వహిస్తున్న డ్వాక్రా మహిళల పొట్ట కొట్టేందుకు శ్రీకాళహస్తి విద్యాశాఖలో పని చేస్తున్న ఎంఈవో స్థాయి వ్యక్తి కుట్ర చేస్తున్నాడంటూ ఆరోపించారు. మామూళ్ల కోసమే ఇదంతానంటూ మండిపడ్డారు. డీఈవో స్పందించి ఆయనపై విచారణ జరపాలన్నారు. డ్వాక్రా మహిళలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో గంధం మణి, చుట్టు గురవయ్య, వెలివేంద్రం, గురునాధం తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పరీక్షలు రాయండి : చీకటి కార్తీక్

**- ఇంటర్ విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు**



**కొత్తగూడెం (ప్రశ్న న్యూస్)** రేపటి నుంచి పరీక్షలు రాస్తున్న ఇంటర్ విద్యార్థులు ఎటువంటి ఆలోచనలను మనసులోకి రానివ్వకుండా, ఒత్తిళ్లకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని భద్రాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ సూచించారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటనలో ఆయన ఇంటర్ విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మీరు - ఇన్నాళ్లు పడిన కష్టానికి తగిన విజయం మీకు అందాలని " కోరుకుంటున్నాను. మీ భవిష్యత్ కు కీలకమైన మలుపు ఇది. పరీక్ష హాల్ కు సకాలంలో చేరుకుని ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని, కోరుకున్న లక్ష్యం తప్పక నెరవేరుతుందని తెలిపారు.

# కేసి కాలువకు నిలిచిపోయిన సాగునీరు

**ఆందోళనలో రైతన్నలు 25 వేల ఎకరాల్లో వరి- మిరపపంటలు ప్రశ్నార్థకం**

**కనీసం 20 రోజులు నీరందిస్తే పంట చేతికి వచ్చే అవకాశం**

**రైతన్నల సమస్యలను మంత్రులు ఫరూక్, బిసి, నిమ్మల దృష్టికి తీసుకోవెళ్ళిన**

**ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి**



**నంద్యాల (ప్రశ్న న్యూస్ )** జిల్లాలో రబీ పంటలు సాగుచేస్తున్న రైతన్నలు జలవనరుల శాఖ అధికారులు షాక్ ఇచ్చారు. ముందస్తు సమాచారం లేకుండా కేసి కాలువకు సాగునీటిని అధికారులునిలిపివేశారు. దీంతో కేసి కాలువ కింద వరి, మిరప, తదితర పంటలు సాగుచేసే రైతన్నలు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారు. దీంతో, నంద్యాల జిల్లా రైతన్నలు కేసి కాలువకు సాగునీరు నిలిపివేసిన విషయాన్ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి దృష్టికి తీసుకోవచ్చారు. నంద్యాల జిల్లాలోని కేసి కాలువ పరిధిలో ప్రస్తుతం రబీ సీజన్లో రైతన్నలు సుమారు 25 వేల ఎకరాల్లో వరి, మిరప., పంటలతో పాటు, ఆరుతడి పంటలను సాగుచేసున్నారు.నంద్యాల జిల్లాలో రైతన్నలు వరి పంటలు భారి ఎత్తున సాగుచేస్తున్న విషయం జలవనరుల శాఖ అధికారులకు తెలుసు, అయినా వరిపంట పొట్టకు వచ్చేదశలో సాగునీరు నిలిపివేయడంతో రైతులు భారి ఎత్తున నష్టపోయే అవకశం ఉంది. రైతన్నల సమస్యలను తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి మంగళవారం జలవనరుల శాఖ అధికారులతో ఫోన్ చేసి సాగునీరు విడుదల గురించి చర్చించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నీటి విడుదలను ఆపివేసినట్టు చెప్పారు. తెలంగాణా అభ్యంతరాలతో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ ద్వార నీటి సరఫరా పూర్తిగా ఆపివేసినట్టు అధికారులు తులసి రెడ్డికి వివరించారు. జలవనరుల శాఖ అధికారులు కేసి కాలువకు సాగునీరు ఇవ్వడంలో చేతులు ఎత్తేయ్యడంతో అధికారుల తీరుపై తాతిరెడ్డి తులసి రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో కేసి కాలువకు సాగునీరు, రైతన్నల సమస్యలను టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రులు ఫరూక్, ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, భూమా అఖిల ప్రియ, ఎంపి బైరెడ్డి శబరీ దృష్టికి తీసుకొనివెల్లారు. నంద్యాల జిల్లాలోని బండిఆత్మకూరు, నంద్యాల గోస్పాడు, సిరివెళ్ల, గోస్పాడు, ఆళ్లగడ్డ, దొర్నిపాడు తదితర మండలాల్లో ప్రస్తుత రబీ సీజన్లో సుమారు 25 వేల ఎకరాల్లో వరి, మిరప పంటలు సాగుచేస్తున్నారని తులసిరెడ్డి మంత్రులు, ఎంఎల్యేల దృష్టికి తీసుకొనివేల్లారు.

# పొదెం వీరయ్య కు ఎమ్మెల్సీ ఇవ్వాలి

**యూత్ కాంగ్రెస్ నాయకులు**



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) భద్రాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య కు ఎమ్మెల్సీ ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గడ్డం రాజశేఖర్, భద్రాచలం అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యెడారి ప్రదీప్ అధిష్టానాన్ని కోరారు. జిల్లా కేంద్రం కొత్తగూడెం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతు పార్టీకి వీర విధేయుడైన వీరయ్య ములుగు ఎమ్మెల్యేగా గెలిచి, సీతక్క కోసం సిట్టింగ్ స్థానాన్ని వదిలి భద్రాచలం నుంచి పోటీచేసి కేవలం 14రోజుల్లోనే అందరి మద్దతు కూడకట్టుకుని ఎమ్మెల్యేగా గెలిచిన పొదెం వీరయ్య మొదటి నుంచి కాంగ్రెస్ వాది. ఎప్పుడూ పార్టీ ఫిరాయించలేదన్నారు కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి ఎన్ని అడ్డంకులు ఎదురైనా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన కాంగ్రెస్ పార్టీని వీడకుండా కరుడగట్టిన కాంగ్రెస్ వాదిగా ప్రజల కోసం, కార్యకర్తల కోసం పార్టీ బలోపేతం కోసం కృషిచేసిన గిరిజన ఆదివాసీ ముద్దుబిడ్డ పొదెం వీరయ్య కు ఎమ్మెల్యే కోటాలోఎమ్మెల్సీ పదవి ఇచ్చి గిరిజన శాఖ మంత్రిగా నియమించాలని యువజన కాంగ్రెస్ తరపున ఏఐసీసీ, పీసీసీ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. మాజీ డీసీసీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వరరావు తీరుతో పార్టీ చిన్నాభిన్నం అయితే జిల్లా వ్యాప్తంగా ఉన్న నాయకులను ఏకతాటిపై నిలిపిన పొదెం వీరయ్య మిత్రపక్షమైన సిపిఐ వల్లే ఓటమి పాలైన విషయం అందరికి తెలుసునని, ఎవరెన్ని కుట్రలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన పార్టీ కోసం చేసిన సేవలు గుర్తించి ఇకనైన ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి క్యాబినెట్ లో గిరిజన శాఖ మంత్రిగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు బర్గాడి సన్నీ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ చంద్రాల సుధీర్ , యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ భద్రాచల అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు ఎడారి ప్రదీప్ యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## హంస వాహన సేవపై లక్ష్మీనరసింహుడు



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు రాత్రి లక్ష్మీ నరసింహ స్వామి హంసవాహనం సేవపై ఆలయ తిరు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. హంసవాహనం సేవ పై ఆలయ తీరు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందు చేసాడు లక్ష్మీ నరసింహుడు. హంసరూపుడైన స్వామి స్వయంగా భక్తకోటిలోని అజ్ఞానం తొలగించి జ్ఞాన ప్రకాశం వెలిగించు



తత్వమే హంసలోని తత్వము అని అర్చకులు ఉపదేశించారు. ప్రత్యేకంగా తెప్పించిన పూలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వజ్ర వైఢూర్యాల ధరించిన స్వామివారు ఆలయ తిరు మాడవీధులో ఊరేగుతూ దగదగ మెరిసిపోయారు.ఆలయ తూర్పు రాజగోపురం ముందు హంస వాహన సేవను అధిష్టింపజేసి హంస వాహన సేవ విశిష్టతను తెలిపారు అర్చకులు. స్వామి వారి సేవలో ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# వటపత్ర సాయి దర్శనంలో
# లక్ష్మీనరసింహుడు



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు కనుల పండుగగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి అలంకార,వాహన సేవలు ప్రధానాలయంలో స్వామివారికి నిత్య ఆరాధనలు అనంతరం పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం స్వామివారిని ఉదయం వటపత్ర శాయి, అలంకారంలో స్వామి వారిని విహరింపజేశారు. మేళతాళాలు మంగళ వాయిద్యాల ' హోరులో 'స్వామివారు మాడవీధుల్లో ఊరేగి భక్తులకు కనువిందు చేశారు. ఈరోజు రాత్రి



హంస వాహన అలంకార సేవపై భక్తులకు దర్శనం ఇవ్వనున్న నారసింహుడు. ఈ నెల 07న స్వామి అమ్మవార్ల ఎదుర్కోలు మహోత్సవం,08న నిర్వహించే లక్ష్మీ నరసింహస్వామి తిరుకల్యాణ మహోత్సవము 09తారీకు దివ్యవిమాన రథోత్సవం,11వ తేదీన అష్టోత్తర శతకటాభిషేకంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

## చేనేత కార్మికుల కు అండగా నిలుస్తాం

**జిహెచ్ఎంసి పద్మశాలి సంఘం కన్వీనర్ పాసికంటి మల్లేష్**



**కాప్రా (ప్రశ్న న్యూస్)** పని వృద్ధులకు ఆదరణ కరువై ఆత్మహత్యలకు పాల్పడుతున్న చేనేత కార్మికులకు అండగా నిలుస్తామని చేనేత కార్మిక కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి తగిన సహకారం అందిస్తామని గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ పద్మశాలి సంక్షేమ సంఘం కన్వీనర్ పాసికంటి మల్లేష్ పేర్కొన్నారు. పలు ఆలయాల నిర్మాణ కర్త ,ప్రముఖ సంఘ సేవకులు, మరియు ఆపదలో ఉన్న వారికి నేను ఉన్నాను అంటూ ఆపన్న హస్తం అందించే సేవా తత్పరులు పాసికంటి మల్లేష్ పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పద్మశాలీలకు సేవలను అందిస్తూ వారి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మల్లేష్ పద్మశాలి సేవలను గుర్తించి పద్మశాలి సంఘం ఆయనకు గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం జిహెచ్ఎంసి కన్వీనర్ గారు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన పద్మశాలీల ఆత్మహత్యలు ఆగలేవని ,గాయత్రి ఉపాసన చేసే పద్మశాలిల%జ% పట్ల గత ప్రభుత్వాల నిర్లక్ష్యంగా వ్యవహరించాయని,ఆవేదన వ్యక్తం చేశారు. పద్మశాలీల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థికంగా వెనుకబడిన పద్మశాలి కుటుంబాల్లో ప్రతిభావంతులైన విద్యార్థుల ఉన్నత విద్య కోసం స్వతహాగా ఆర్థికంగా మద్దతు తెలిపి సహకారం అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. నిరుపేదలైన పేద యువతులకు వివాహం కోసం తాము అండగా నిలుస్తామన్నారు. తనకు పదవి కట్టబెట్టిన పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల కటి రాజ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనదేశానుసారం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పద్మశాలిల సంక్షేమం కోసం ప్రణాళిక రూప నుంచి ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వేముల బాలరాజ్,చీఫ్ అడ్వైజర్ డాక్టర్ మారుత రమేష్, ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాస్ కోశాధికారి బింగి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల్లో ఫెయిల్ అవుతుందని
# ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**మంచిర్యాల** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం షెట్ పల్లి గ్రామానికి చెందిన హాసిని (18) చెన్నూరులోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఇంటర్మీడియట్ చదివేది, చదువు ఇష్టం లేక ఇంటికి రావడంతో విద్యార్థిని తండ్రి ఆమెను బలవంతంగా మంచిర్యాలలోని ప్రైవేట్ కళాశాలలో చేర్పించాడు. అయితే ఇంటర్ పరీక్షలు దగ్గర పడుతుండడంతో, ఫెయిల్ అవుతానని భయపడ్డ విద్యార్థిని ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది.

## ఇసుక రవాణాను అడ్డుకుంటున్నారు

**హైదరాబాద్** నిర్మాణ రంగంలో ఉపయోగపడే ఇసుకను నిర్మాణదారులకు సరఫరా చేస్తుంటే తమ వ్యాపారం పట్ల పోలీసులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇసుక వ్యాపారస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం నాడు కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును తన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఇసుక వ్యాపారం చేస్తున్నామని, ఇప్పుడు పోలీసులు తాము ఇసుక సరఫరా చేస్తున్న వాహనాలను సీజ్ చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ఇదేమిటి అనే ప్రశ్నిస్తే పైనుండి ఆదేశాలు ఉన్నాయని సమాధానం ఇస్తున్నారని వాపోయారు. తెలంగాణ ప్రభుత్వానికి ఇసుక సరఫరా కోసం డీడీ చెల్లించి పెద్ద లారీలల్లో తెచ్చిన ఇసుకను డంపు చేసి లారీ వెళ్లలేని కాలనీలు, ఇండ్ల నిర్మాణాల వద్దకు ఆటోలలలో, టిప్పర్లలో ఇసుకను సరఫరా చేస్తుంటే ఇప్పుడు వాటిని కూడా ఎమ్మార్వో, పోలీసులు సీజ్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎమ్మెల్యేకు తెలియజేశారు.

## విద్యార్థుల బొట్టు
# తొలగించిన ప్రిన్సిపాల్

**- తల్లిదండ్రుల ఆందోళన**

**మేడ్చల్** పెద్దఅంబర్ పేట్ కండోర్ షైన్ స్కూల్ ప్రిన్సిపల్ అత్యుత్సాహంగా ప్రవర్తించి బొట్టు పెట్టుకుని వచ్చిన విద్యార్థులను చితకబాదారు,స్కూల్ లో ప్రెయర్ చేసే సమయం లో లైన్ లో ఉన్న విద్యార్థుల వద్దకి వెళ్లి బొట్టు ఎందుకు పెట్టుకున్నావ్ అంటూ బలవంతంగా వాష్ రూంలోకి తీసుకెళ్లి బొట్టు తీయించాడు ప్రిన్సిపాల్ లక్ష్మయ్య ,దీనిపై సదరు విద్యార్థి సెల్ఫీ వీడియో తీసుకుని మనోవేదనకు గురవడం తో తల్లితండ్రులు హిందూ సంఘాలు స్కూల్ వద్దకి చేరుకుని ప్రిన్సిపల్ తీరుపై స్కూల్ లో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకి దిగారు,దీనితో ఈ రోజు ప్రిన్సిపాల్ రాలేదని తప్పించుకునే ప్రయత్నం చేశారు స్కూల్ సిబ్బంది,సుమారు 10 మంది విద్యార్థులకి ప్రిన్సిపాల్ ఇలా వాష్ రూమ్ లోకి తీసుకుని వెళ్లి బొట్టు తెపించడం జరిగిందని తల్లితండ్రులు తెలిపారు,స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మయ్య పై చర్యలు తీసుకుని మళ్ళీ ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని సనాతన ధర్మానికి విరుద్ధంగా నడుస్తున్న స్కూల్ మూసేసే వరకు ఊరుకునే ప్రసక్తి లేదని హిందూ సంఘాలు హెచ్చరించాయి...

# పెద్దపల్లి జిల్లాలో మట్టిదందా హవా

**- లారీలలో మట్టి తరలిస్తుంటే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు**



**మంథని ( ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి జిల్లాలోని మట్టి దందా అక్రమార్కులకు పెద్దపెల్లి జిల్లా పెద్ద అడ్డాగా మారింది. పెద్దపల్లి జిల్లాలోని గ్రామ రాఘవపూర్, గౌరెడ్డి పేట, తుర్కల మద్దికుంట, బసంత్ నగర్, సుల్తానాబాద్ మట్టి దందా ఇష్టారాజ్యంగా నడిపిస్తున్నారు. రాత్రి వేళల్లో లారీల ద్వారా ఆ మట్టిని తరలిస్తుండగా జిల్లాలలో రోడ్డు ప్రమాదాలు ప్రజలకు ఇబ్బందిగా మారాయి. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపైన ఇష్టారాజ్యంగా నానా బూతులు తిట్టుతూ కొట్టిన సందర్భాలు, భౌతిక దాడులకు పాల్పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. దీనికి కారణం ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యమా..? అధికారుల నిర్లక్ష్యమా..? వెంటనే మట్టి అక్రమార్కుల అగడాలకు అడ్డు వేయవలసిన అవసరం ఉంది. పోలీస్ శాఖ మైనింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు వెంటనే కలెక్టర్ ఆదేశాల మేరకు అక్రమార్కుల పైన చట్టరీత్యా క్రిమినల్ కేసులు పెట్టాలని ప్రభుత్వ వనరులను, ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడవలసిన అవసరం ఉందని ప్రజలు కోరుకుంటున్నారు.

## గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో

# పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )** పాపన్నపేట మండలం చిత్రియాల్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మంగళవారం నాడు మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మాదేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఆశీస్సులతో చిత్రియాల్ గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఏడుపాయల మాజీ చేర్మెన్ బాలగౌడ్. మాజీ మార్కెట్ చేర్మెన్ వెంకట్రాంరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధనరెడ్డి.తాజా మాజీ సర్పంచ్ లు జగన్ గురుమూర్తిగౌడ్, రాజయ్య లింగారెడ్డి,బద్రి మల్లేశం తాజా మాజీ ఎంపీటీసీ కుబేరుడు, %ఖుఎం% చేర్మెన్ గుణిశెట్టి మల్లేశం నాయకులు వెంకటేశం, దుర్గయ్య,కిష్టా గౌడ్, సాయిరెడ్డి ఏడుకొండలు, మల్లేష్,నర్సింలు నాయకులు కార్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు

**కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి**

**2025-ఇంటర్మీడియట్ పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాల పరిశీలన**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )** మార్చి 05 నుంచి 23 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల -2025 నిర్వహణకు మంగళవారం జిల్లా కేంద్రంలో.కొల్చారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రేపు జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలకు (30) సెంటర్లలో ఇంటర్ మొదటి సంవత్సరం-6066, రెండవ సంవత్సరం- (6418) మంది విద్యార్థులు పరీక్ష వ్రాయనున్నారని తెలిపారు. ఇందులో జనరల్ 11408 మంది , ఒకేషనల్-1026 మొత్తం జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం, ఒకేషనల్ మొత్తం కలిపి-12484మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉందని చెప్పారు.పరీక్ష నిర్వహణ కోసం పరీక్ష కేంద్రాల నియమనిబంధనల ప్రకారం అందులో ఉండాల్సిన మౌలిక వసతుల గురించి ఆరా తీశారు.

విద్యార్థులు ఎటువంటి ఇబ్బందీ లేకుండా పరీక్ష రాసేందుకు వీలుగా బెంచీలు, కుర్చీలు, తాగునీరు, మూత్రశాలలు, సీసీ కెమెరాల పనితీరు, తరగతి గదులు, లైటింగ్, ఫ్యాన్లు, విద్యుత్ సరఫరా, తదితరాల వంటి సౌకర్యాలను పర్యవేక్షించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. పరీక్షలు నిర్వహించి ఏరియాలలో జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట కుల్చారం తాసిల్దార్ గఫార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు







**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మున్సిపల్ పరిధిలోని . అజాతతశత్రువు. అందరివాడు ఉమ్మడి. ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభాపతి. రాజకీయ విలువలకు నిలువుటద్దం. బుచ్చి పంతులు. ప్రతి ఒక్కరిని ప్రేమతో పలకరించే వ్యక్తి ఎవరంటే దుద్దిల్ల శ్రీపాదరావు మంథని ముద్దుబిడ్డ. దుద్దిల్ల శ్రీపాద రావు జన్మదినం సందర్భంగా మంథని మండలం లోని శ్రీపాద రావు విగ్రహం వద్ద జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు, విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా ఆయన కుమారుడైన మంత్రి దుద్దిళ శ్రీధర్ బాబు నివాళులు అర్పించినారు ప్రభుత్వ దవాఖానలో పలువురికి పండ్లు పంచినారు. అదేవిధంగా క్యాంప్ ఆఫీసులో ప్రజలకు మజ్జిగ పాకెట్లను పంచినారు ఈ కార్యక్రమంలో వడ్నాల శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆయిల్ ప్రసాద్దు, కుడుదుల వెంకన్న, రామ్ రాజశేఖర్ ,పోలు శివ, శశిభూషణ్ కాచే, అజీమ్ ఖాన్, బూడిది శంకర్ ,అక్కపాక సంపత్, మంథని సత్యం, పేర వీణ లింగన్న లైసెట్టి రాజు, అక్క పాక సది, అని ఏల్పుల రాజయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులకు అవినీతి అంటగట్టి బదనాం చేసిండ్లు...

- చెక్‌డ్యాం వేస్తన్న మంత్రి ప్రజలకు సమాధానం చెప్పాలే
- గోదావరి...మానేరు నీళ్లను ఆపాలనే ఏనాడు ఆలోచన చేయలే
- ఒక పని చేయకుండా 15నెలల కాలాన్ని వృథా చేసిండ్లు
- ఓట్ల కోసం కాకుండా ప్రజానీకం కోసమే పని చేసినం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





**మంథని ( ప్రశ్న న్యూస్)** ముందు తరాల భవిష్యత్ కోసం ఆలోచన చేసిన తాము అభివృద్ధి పనులు చేస్తే వాటికి కాంగ్రెస్సోళ్లు అవినీతిని అంటగట్టి బదనాం చేసి ప్రజలకు అన్యాయం చేశారని మంథనిమాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం మంథని మండలం అడవిసోమన్‌పల్లి గ్రామంలోని మానేరుపై నిర్మించిన చెక్‌డ్యాంను సందర్శించి చెక్‌డ్యాంలో నిలిచిన నీటిలో చేపలు పడుతున్న మత్స్యకారులను కలిసి ఉపాధి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్పగా ఆలోచన చేసి అడవిసోమన్‌పల్లి గ్రామంలోని మానేరుపై చెక్ డ్యాం నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ఈ చెక్‌డ్యాంతో అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆలోచనతో చెక్‌డ్యాం నిర్మిస్తే దానిపై మంథని ఎమ్మెల్యే రాద్ధాంతం చేశారన్నారు. చెక్ డ్యాంలు వేస్టు అని అసెంబ్లీలో మాట్లాడారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా అడవిసోమన్‌పల్లిలో చెక్ డ్యాం కేవలం బీఆర్ఎస్ పార్టీ వాళ్ల ప్రయోజనాలకే నిర్మించారని, సైంటిఫిక్‌గా నిర్మించలేదని రకరకాలుగా మాట్లాడారని ఆయన గుర్తు చేశారు. అయితే ఈనాడు అడవిసోమన్‌పల్లి మానేరుపై నిర్మించిన చెక్‌డ్యాంతో భూగర్భజలాలు పెరిగాయని, మత్స్యసంపదతో అనేక కుటుంబాలు ఉపాది పొందుతున్నాయని ఆయన తెలిపారు. అడవిసోమన్‌పల్లితో పాటు ఇతర గ్రామాలకు చెందిన మత్స్యకారులు ఇక్కడ చేపలు



పట్టుకుని జీవనోపాధి పొందుతున్నారని ఆయన అన్నారు. అనేక ఏండ్లు ఈ ప్రాంతాన్ని పరిపాలించిన ఎమ్మెల్యే కుటుంబం ఏనాడు ఈ ప్రాంత ప్రజల గురించి ఆలోచన చేయలేదని, గోదావరి, మానేరు నీళ్లు వృధాగా పోయి సముద్రంలో కలుస్తున్నా కనీసం కాలు అడ్డం పెట్టి ఆపాలని, సాగు, తాగునీరు అందించాలని చూడలేదన్నారు. ఈనాడు చెక్‌డ్యాంతో ఎంతో మంది ఉపాధి పొందుతుండగా భూగర్భజలాలు పెరిగి రైతులకు మేలు జరుగుతుందని, ఈ ప్రయోజనాలపై మంత్రి ఏమనిసమాధానం చెప్తాడని ఆయన ప్రశ్నించారు. దేశంలో రాష్ట్రంలో అనేక ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ మనల్ని చీకట్లోనే ఉంచాలని చూసిందే తప్ప ఏనాడు వెలుగులు అందించాలనే ఆలోచన చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కరకట్టలు నిర్మిస్తామని, ఇంకా అనేక పనులు చేస్తామని చెప్పిన ఎమ్మెల్యే అధికారంలోకి వచ్చి 15నెలలు గడుస్తున్నా ఒక్క పని చేయలేదని, 15నెలల కాలాన్ని వృధా చేశారని ఆయన అన్నారు. అడవిసోమన్‌పల్లి అనాదిగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తూ వస్తున్నా కేసీఆర్ నాయకత్వంలో ఓట్ల కోసం, కులాలు, పార్టీలు చూడకుండా ప్రజల కోసమే పని చేయాలని ఆలోచనతో ఇక్కడ చెక్‌డ్యాం నిర్మించామన్నారు. ఈ చెక్‌డ్యాం ద్వారా జరుగుతున్న ప్రయోజనాలను చూసైనా ఎమ్మెల్యేకు జ్ఞానోదయం కావాలని, ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఈ నియోజకవర్గంలో అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టు వస్తే దానిని నిర్వీర్యం చేసేందుకు కుట్రలుచేశారని, ఈ ప్రాంత ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టును సైతం వినియోగంలోకి తీసుకురావాలని ఆయన అన్నారు.

## కాంగ్రెస్ అధికార పార్టీలో ఉండి పేద దళిత ప్రజల కడుపులు

# కొడుతుంటే మంత్రి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు?


**దళారుల దందాలను ప్రోత్సహించడమేనా?**

**ప్రజాపాలన అంటే బ్రోకర్ల చేసే వ్యవస్థను కాపాడడమేనా?**

**ఎస్సీ కార్పొరేషన్ ఎ డి దీనిలో ఇన్వాల్వ్ అయి ఉన్నారేమో?**



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని నియోజక వర్గ పరిధిలో ఇలాంటి మోసాలు అధికార కాంగ్రెస్ పార్టీలోనే జరుగుతుంటే. మంథని నియోజకవర్గంలో ఎవరికి చెప్పుకోవాల్సి ఉంటుంది అధికారమును అడ్డుపెట్టుకొని కోట్లకు పడగలెత్తుతున్నారు మొన్న బిట్టు పెళ్లి చెరువులో కూడా ఇదే కారణంగా చెప్పులతో కొట్టుకున్నారు మరి ఇలాంటి వ్యవహారాలు జరుగుతుంటే మంత్రి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు? మరి మంత్రికి తెలిసి జరుగుతున్నాయా? మరి తెలియకుండా జరుగుతున్నాయా? ప్రజలు ఆలోచన చేయాలి ధర్మారం దళితుడు కూడా ఇలాంటి మోసాలు ఎన్ని చేస్తున్నా ప్రజలు ఎందుకు నమ్ముతున్నారు ఎలా నమ్ముతున్నారు ప్రజలకే తెలియాలి. ఇలాంటి ఎస్సీ కార్పొరేషన్ లోన్లలో పేద ప్రజల నోట్లో మట్టి కొట్టి వారి నోటికాడబుక్కను గద్దల తన్నుకు పోతుంటే మరి కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలియదా ఈ విషయం కానీ ఎస్సీ కార్పొరేషన్ ఎడి అండగా ఉండి నడిపిస్తున్నారా? మరి కార్యాలయము మోసగాళ్లకు అడ్డగా మారిందా ఇలాంటి పరిస్థితులలో దళిత పేద ప్రజలకు దిక్కు ఎవరు. కష్టాలు ఉన్నాయని చెప్పుకునే పేద



ఇలాంటి మోసాలు ఎన్ని చేస్తున్నా కాంగ్రెస్ పార్టీకే చెల్లుతుందా? పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ సేవే తత్పర్తగా పెద్దపల్లి జిల్లాను ముందంజలో నడపడానికి ఎంతో కృషి చేస్తున్నారు మరి అటువంటి వారికి ఇలాంటివి కత్తిమీద సవాల్ లాగా నిలుస్తున్నాయి ఇలాంటి మోసగాళ్లను ప్రజలకు ఇలాంటి మోసగాళ్ల బారిన పడకుండా కలెక్టర్ కూడా చొరవ తీసుకోవాలని పేద ప్రజలు కోరుతున్నారు ఈ గేదెల కొనుగోలు మోసంలో పై అధికారుల అండదండలు ఉన్నాయా అని ప్రజలు వాపోతున్నారు ఈ యూనిట్లలో బ్యాంక్ అధికారులకు ఎస్సీ కార్పొరేషన్ అధికారులకు వ్యవసాయ అధికారులకు ఇలాంటి మోసగాళ్లకు ఎవరెవరికి ఎంత ఇస్తున్నారో ఎంత చెల్లుబాటు అవుతుందో లాస్ట్ కు పేద ప్రజలకు తలుగు మాత్రమే దిక్కు అవుతుంది మరి బర్రె ఎవరి చేతులకు వెళ్ళిపోతుందో కాసులు ఎవరి చేతులకు వెళ్ళిపోతున్నాయో ప్రజలు ఆలోచన చేయాలి ఇలాంటి వాటిని అరికట్టకపోతే పై అధికారులకు సీఎంకు సంబంధిత శాఖ మంత్రి కి తెలియజేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది తస్మాత్ జాగ్రత్త!

## ప్రజా పాలనకు పాటల నిరాజనంలో

# పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )** మెదక్ జిల్లా శివంపేట మండలం మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘా సేవకులు బండారి గంగాధర్ రవీంద్ర భారతి స్టేడియంలో పాల్గొనడం జరిగింది . ప్రజా పాలన పాటల నిరంజనంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్రత కల్పించి బిసి కులగన చేసినందుకు ఏపూరి సోమన్న కళాబృందం ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది అలాగే కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలలోకి తీసుకపోవడానికి ఏపూరి సోమన్న ఒక పాటను రిలీజ్ చేయడం జరిగింది.

అలాగే ప్రజాపాలన వచ్చిన తర్వాత ప్రజా కార్యక్రమాలు చేసిన విధంగా ప్రజలలోకి తీసుకుపోయే విధంగా ఆ యొక్క పాటను రిలీజ్ చేసి ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల అక్క. మోత్కుపల్లి నర్సింలు . జేరిపోతుల పరుశురాములు . జయరాజన్న తదితరులు పాల్గొన్నారు.

# అనువంశిక వైద్యం పేరిట ఘరానా మోసం

**- అర్హత లేకపోయినా వైద్యం చేస్తున్న కేటుగాళ్లు- చోద్యం చూస్తున్న పాలకులు, అధికారులు**

**- అమాయకుల వద్ద నుండి వేయిలలో దోపిడీ.. కోట్లల్లో లాభం**

**(ఆర్ కె - ప్రశ్న న్యూస్ బ్యూరో 9394334646)**



తెలుగు రాష్ట్రాల్లో ఆయుర్వేదం, మూఢనమ్మకాలు అక్రమార్కులకు వరంగా మారింది. భూత వైద్యం పేరిట కొందరు ఆయుర్వేద పేరిట మరికొందరు అమాయక ప్రజలను నిలువునా ముంచుతున్నారు. ఈ వ్యాపారాన్ని నియంత్రించే వ్యవస్థలు బలంగా లేకపోవడం వల్లే ఈ పరిస్థితి తెలుగు రాష్ట్రాల్లో దాపరించింది. తెలిసి తెలియని వైద్యంతో అమాయక ప్రజల ప్రాణాలను హరిస్తున్నారు. ఈ బోగస్ వ్యాపారాన్ని నియంత్రించే వ్యవస్థ బలంగా లేకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొన్నదన్న విమర్శలు తీవ్రంగా ఉన్నాయి అయినా అధికారులలో మాత్రం ఏమాత్రం చలనం లేకుండా పోయింది.

### డబ్బు సంపాదన లక్ష్యంగా వైద్యం..

ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆయుర్వేద డిస్పెన్సరీలు నిర్వహిస్తున్నారు. వీటికి ప్రభుత్వమే ఆయుర్వేద మందులను సరఫరా చేస్తుంది. కానీ ఈ ఆస్పత్రుల కంటే నకిలీ వైద్యులకే డిమాండ్ అధికంగా ఉంటుంది. దీర్ఘకాలిక వ్యాధులను అలోపతి వైద్యానికి లొంగని అనేక వ్యాధులను మటుమాయం చేస్తామని, నమ్మబల్కుతూ యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్, వాట్సప్ గ్రూపులలో వీరిచ్చే ప్రకటనలను అమాయక ప్రజలు నమ్మి ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. ఆయుర్వేదానికి సంబంధించి ఎలాంటి కోర్సులు చేయకపోయినా నిపుణులైన వైద్యులను తలదన్నేలా దర్జా కనపరుస్తున్నారు. రోగుల వద్ద వాళ్ల నోటికి ఎంత వస్తే అంత చెప్పి చిన్నచిన్న వ్యాధులకు కూడా వెయ్యిలలో దండుకుంటున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో నకిలీ ఆయుర్వేద వైద్యులు భూత వైద్యులు తిష్ట వేసి తెలిసి తెలియని వైద్యం చేస్తూ ధనార్జనే లక్ష్యంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

### వైద్యం తెలవకున్న అనువంశిక వైద్యులుగా అవతారం..

ఆయుర్వేద వైద్యం చేయాలంటే బి ఏ ఎం ఎస్ కోర్సు తప్పనిసరి. కానీ కొంతమంది దూరవిద్య ద్వారా డిప్లమా సర్టిఫికెట్లు తెచ్చుకుంటున్నారు. మరికొందరు అనువంశిక వైద్యమని, గిరిజన వైద్యం అని చెబుతూ జనాన్ని మభ్యపెడుతున్నారు. ఏమాత్రం అక్షర జ్ఞానం లేని వారు సైతం వైద్యులుగా చలామణి అవుతున్నారు. అక్రమ సంపాదన కోసమే అనువంశిక వైద్యులుగా అవతారం ఎత్తుతు ఒక్కొక్క రోగి దగ్గర నుండి వేలలలో దోచుకుంటున్నారు. భూతద్దం పెట్టి వెతికిన వందలలో తీసుకునే అనువంశిక వైద్యులు ఎక్కడ కనిపించరు. రూ.100, రూ.200 తీసుకొని వైద్యం చేసే అనువంశిక వైద్యులు ఉన్నారంటే వాళ్లు నిజమైన ప్రజాసేవగల వైద్యులుగా పరిగణించవచ్చు కానీ అలాంటివాళ్లు ఎక్కడో ఒక్కరు మాత్రమే ఉంటారు. చివరికి రహదారి పక్కన మూలికలు నూరు పోసి జనానికి ఇస్తున్న అడిగే నాథుడు కరువయ్యారు. ఆయుర్వేద మందులను విక్రయించాలన్నా, వాటిది తయారు చేయాలన్న ఆయుష్ విభాగం నుంచి అనుమతి పొందాలి. మీరు ఏ మందులు విక్రయిస్తున్నారు ఎలాంటి మందులు తయారు చేస్తున్నారు దానిపై ఆయుష్ విభాగ అధికారులు పర్యవేక్షించాలి. కానీ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ మందులు తనిఖీ చేసేందుకు తక్కువ సంఖ్యలో మాత్రమే డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు ఉన్నారు. ఉన్నవాళ్లు కూడా సక్రమంగా విధులు నిర్వహించారు కొంతమంది మాత్రం అనువంశిక వైద్యుల వద్ద నుండి నెల నెల మామూలు వసూలు చేస్తారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే వీరు ఎక్కడ తనిఖీలు చేసిన దాఖలాలు కనిపించవు. విజిలెన్స్ అధికారులు అడపాదడప దాడులు చేసి పట్టుకొని, పోలీసులకు అప్పగించిన పెద్దగా శిక్షలు పడవు. నకిలీ మందులు వాడి కొన్ని వేల మంది ఇప్పటికే కిడ్నీ, కాలేయం వ్యాధులతో బాధపడుతున్నారు. మరికొందరు అనారోగ్యంతో కన్నుమూశారు. కానీ అక్రమార్కులకు ఎలాంటి కఠిన శిక్షలు పడటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయుర్వేద మందులు విక్రయించే వారిపై పర్యవేక్షణ చేసే అధికారం ఇటు ఆయుష్ విభాగ అధికారులకు గానీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు, ఔషధ నియంత్రణ శాఖకు ఉండటం లేదు దీంతో అక్రమార్కులు మరింతగా రెచ్చిపోతున్నారు. భూత వైద్యం, అనువంశిక వైద్యం పేరుతో బరితెగించి రోగులను నిండా ముంచుతూ కోట్లు గడిస్తూ వారి కుటుంబాలను చిన్నభినం చేస్తున్నారు మాయగాళ్ళు, బొట్టు పెట్టి మంత్రాల పేరుతో మాయ చేస్తూ, అమాయక ప్రజలను నిలువు దోపిడీ చేసి రెండు, మూడు అంతస్తుల బంగ్లాలు కడుతున్నారని ప్రజలు వాపోతున్నారు.

ఇన్కమ్ టాక్స్ అధికారులు సైతం వీరిని పట్టించుకోకపోవడంతో వీళ్ళ ఆదాయానికి అక్రమ సంపాదనకు హద్దు అదుపు లేకుండా పోతోంది. ప్రజలు ఫిర్యాదు చేస్తే నామమాత్రపు కేసులు పెట్టి వదిలి వేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత విభాగాల అధికారులు, పోలీసు శాఖ భూత వైద్యం పేరుతో బురిడీ కొట్టిస్తున్న కేటుగాళ్లను, ఆయుర్వేదం పేరుతో మోసగిస్తున్న నకిలీ వైద్యులను కటకటలోకి నెట్టాలని ప్రజలు కోరుచున్నారు.

# ఇంటర్ విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్

## ప్రశాంతంగా పరీక్షలు వ్రాయండి

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఇంటర్ విద్యార్థులు ఎటువంటి ఆలోచనలను మనసులోకి రానివ్వకుండా, ఒత్తిడిలకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలని కోరుతూ ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఓ ప్రకటనలో బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు.ఈ సందర్భంగా మీరు ఇన్నాళ్లు పడిన కష్టానికి తగిన విజయం మీకు అందాలని కోరుకుంటున్నాను, మీ భవిష్యత్ కు కీలకమైన మలుపు ఇది పరీక్ష హాల్ కు సకాలంలో చేరుకోండి, ప్రశాంతంగా పరీక్షలు వ్రాయండి,మీ లక్ష్యం దరికి తప్పక చేరుస్తుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.

# ఉక్రెయిన్‌కు సైనిక సాయం నిలిపివేత

**- తక్షణ అమలుకు ట్రంప్ ఆదేశం**



**వాషింగ్టన్ (ప్రశ్న న్యూస్):** ఉక్రెయిన్‌కు అమెరికా సైనిక సహాయాన్ని తాత్కాలికంగా తక్షణమే నిలిపివేస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. వైట్ హౌస్‌లోని అధ్యక్ష కార్యాలయంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో వాగ్యుద్ధం జరిగిన మూడు రోజులకే ట్రంప్ నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. ఉక్రెయిన్‌కు తాత్కాలికంగా సైనిక సహాయాన్ని పూర్తిగా నిలిపివేయాలని, ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని ట్రంప్ ఆదేశించినట్టు అమెరికా ప్రభుత్వంలోని సీనియర్ అధికారి ఒకరిని ఉటంకిస్తూ ది న్యూయార్క్ టైమ్స్ మంగళవారం తెలిపింది. అమెరికా అధ్యక్షుడికి, జాతీయ భద్రతా విభాగానికి చెందిన సీనియర్ నాయకులకు మధ్య వరుస సమావేశాల అనంతరం ఈ నిర్ణయం వెలువడినట్టు పత్రిక తెలిపింది. రష్యాతో శాంతి చర్చలకు ఉక్రెయిన్ తన చిత్తశుద్ధిని నిరూపించుకోనంతవరకు ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం అమలులో ఉంటుందని ఆ అధికారి వెల్లడించినట్లు పత్రిక తెలిపింది. అమెరికా రక్షణ కంపెనీల నుంచి నూతన సైనిక పరికరాలను ఉక్రెయిన్ కొనుగోలు చేయడానికి ఉద్దేశించిన లక్షల కోట్ల డాలర్ల భద్రతా సాయం కూడా ట్రంప్ ఉత్తర్వుల ఫలితంగా నిలిచిపోయినట్టు పత్రిక వివరించింది.

### ఉక్రెయిన్ ఆగ్రహం

రష్యా డిమాండ్లకు తాము తలొగ్గే పరిస్థితిని కల్పించేందుకే తమకు అన్ని రకాల సైనిక సహాయాన్ని ట్రంప్ ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేసిందని ఉక్రెయిన్ సీనియర్ పార్లమెంట్ సభ్యుడు ఒకరు స్పష్టం చేశారు. ఇప్పుడు సైనిక సాయాన్ని నిలిపివేయడమంటే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు సాయపడడమేనని ఉక్రెయిన్ పార్లమెంటరీ విదేశీ వ్యవహారాల కమిటీ చైర్మన్ ఒలెక్సాండర్ మెరెజ్కో తెలిపారు. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం చాలా బాధాకరమని, రష్యా డిమాండ్లకు తాము తలొగ్గాలన్న ఉద్దేశం ఇందులో దాగి ఉందని ఆయన చెప్పారు. మానసికంగా, రాజకీయంగా ఉక్రెయిన్‌కు చావు దెబ్బని ఆయన వర్ణించారు. ఇది తమ స్ఫూర్తికి ఏమాత్రం దోహదపడదని ఆయన చెప్పారు. జెకొస్లోవేకియాలోని కొంత భాగాన్ని నాజీ జర్మనీ కలుపుకోవడానికి అనుమతినిస్తూ జరిగిన 1938 నాటి మ్యూనిచ్ ఒప్పందంతో తాజా పరిణామాన్ని ఆయన పోలుస్తూ మ్యూనిచ్ కన్నా ఇది అత్యంత దారుణమైనదని చెప్పారు. అక్కడ జెకోస్లోవేకియాను దురాక్రమణదారుగా చిత్రీకరించే ప్రయత్నం జరగలేదని, కాని ఇప్పుడు బాధిత దేశాన్ని దురాక్రమణదారుగా ఆరోపిస్తున్నారని, ఇది అత్యంత ప్రమాదకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# ఉద్యోగులపై చులకన భావమేల

**-పీఆర్సీ ఏమాయే**

**- ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యం**

**- సంవత్సరాలు గడుస్తున్న అందని బకాయిల డబ్బు**

**- ప్రభుత్వ వ్యవహారశైలితో మనోవేధనలో ప్రభుత్వోగులు**

**- కుదేలైన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి**

**- పెండింగ్ డీఏలు వచ్చేనా - మళ్ళీ ఐదుకు చేరిన డిఏలు**

**- ఉద్యోగ హక్కులను తాకట్టు పెట్టి పాలకులకు వత్తాసు పలుకుతున్న ఉద్యోగ సంఘాల నాయకులు**

**- బకాయిల చెల్లింపులకు లేని డబ్బులు ఉచితాలకేక్కడివి**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్ )** రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. ప్రభుత్వాలు వస్తున్నాయి, పోతున్నాయి కాని ఉద్యోగుల సమస్యలకు మాత్రం పరిష్కారం దొరకడం లేదు. స్వరాష్ట్రం సిద్ధిస్తే సమస్యలు ఉండవని కలలుకన్న ఉద్యోగుల ఆశలపై నీళ్లు చల్లి తేనెపూసిన కత్తులతో ఉద్యోగుల గుండెలు చీల్చిన మన పాలకులు నిరంకుశంగా ఉద్యోగుల హక్కులు కాలరాచారు. గత పది సంవత్సరాల పాటు అధికారం వెలగబెట్టిన నాయకులు సంఘంలో ఉద్యోగులకు కనీస గౌరవ మర్యాధలు కూడా లేకుండ తమ సొంత నౌకర్ల వలె అణచివేతలకు తెరలేపారు. ఈ నేపద్యంలో ఉద్యోగ సంఘాల నాయకుల ముందు ఎంగిలి బొక్కలు విసిరేసి సంఘాలపై ఉక్కుపాధం మోపి, నిర్వీర్యం చేసిన ఘనత గత ప్రభుత్వ పాలకులకే దక్కింది. కాగా ఇట్టి పరిస్థితులపై పోరాడాల్సిన నాయకులు పోరాట పటిమను మరిచి సొంత ప్రయోజనాల దృష్ట్యా పాటించిన మౌనమే మన పాలిట శాపంగా మారింది. సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న జీపిఎఫ్, టీజీ ఎల్ఐసీ, సరెండర్, వంటి తదితర బకాయిల ఊసే లేదు, మళ్ళీ ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. దేశంలోని 29 రాష్ట్రాల్లో ఒక్క మన రాష్ట్రంలోమాత్రమే ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని సమాచారం. ఉద్యోగులకు, పెన్షనర్లకు సక్రమంగా అందాల్సిన డీఏలు పెండింగ్ లో ఉండటం అంత దురదృష్టకరం లేదని పలువురు ఉద్యోగుల ఆవేధన వ్యక్తం చేసారు. ఉద్యోగులకు సంబందించిన వేల కోట్ల బకాయిలు పెండింగ్ ఉన్నాయి, డీఏల అతీగతి లేదు, పీఆర్సీ ముచ్చేటే లేదు. హెల్త్‌కార్డుల జాడేలేదు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ మూతపడింది. ఉద్యోగ సంఘాల నాయకుల గొంతు మూగబాయే. నిరంకుశ పాలన నుండి ప్రజాపాలన వచ్చినను ఉద్యోగుల పరిస్థితి పెనం పై నుండి పోయ్యిలో పడ్డ చందంగా మారింది. కాంగ్రెస్ సర్కార్ పై, ముఖ్యమంత్రి రేవంత్ పై గంపెడు ఆశలు పెట్టుకున్న ఉద్యోగులకు మరోసారి భంగపాటు తప్పలేదు. ఉద్యోగుల సమస్యలపై అంతులేని హమీలు గుప్పిస్తున్నను ఆచరణలో మాత్ర ఒక అడుగు పడకపోవడం గమనార్హం. ఉద్యోగులు, సంఘాల నాయకులకు మంత్రుల వద్ద కనీస గుర్తింపు కూడా లేదని, ఉద్యోగులకు సంబంధించిన ఫైళ్లను కొందరు మంత్రులు పట్టించుకోవడం లేదని సమాచారం. మార్చిలోపు ఆర్థికేతర, మార్చి తర్వాత ఆర్థికపరమైన సమస్యలు పరిష్కారమవుతున్నాయన్న రేవంత్ హామీలు నీటిమీదు రాతలుగా మారాయని పలువురు తమ ఆక్రందనను వెళ్ళబుచ్చారు.

### ప్రభుత్వ ఉద్యోగులకు భారీ నష్టం

ఉద్యోగులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండటంతో ప్రతి ఉద్యోగి నెల నెలా రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు నష్టపోతున్నారు. మొత్తం 30 నెలల డీఏను సర్కారు బాకి పడింది. ఈ మొత్తం రూ.2.4 లక్షల నుంచి రూ.3.5 లక్షల వరకు ఉంటుందని అంచనా. ఇప్పుడు డీఏ ఇస్తే డీఏ మొత్తంతో పాటు ఏరియర్స్‌ను కలిపి ఇవ్వాల్సి ఉంటుంది. ఒకవైపు ద్రవ్యోల్బణం పెరుగుతుండటం, ఖర్చులు తీవ్రమవుతుండటంతో ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం డీఏలు విడుదల చేయక పోవడంతో ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో ఆగ్రహావేశాలు వ్యక్త మవుతుండగా ప్రభుత్వం నుండి కనీస స్పందన లేకపోవడంతో ఉద్యోగ సంఘాలు, నేతల్లోను అసహనం పేరుకుపోతుందని సమాచారం.

### - ఐదు డిఏలకు ఇచ్చింది ఒక్కటే

ఉద్యోగులు, పెన్షనర్లకు ద్రవ్యోల్బణ ప్రభావాన్ని తగ్గించే క్రమంలో కరువు భత్యం విడుదల చేస్తారు. అధిక ధరలు, ధరల సూచీ ప్రకారం ప్రభుత్వమే ఎప్పటికప్పుడు విధిగా డీఏలను విడుదల చేయాలి. ఇలాంటి డీఏల చెల్లింపులో గత కేసీఆర్ ప్రభుత్వం, ఇప్పటి కాంగ్రెస్ సర్కారు ఉద్యోగులు, ఉపాధ్యాయులను ధారుణంగా వంచింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదు పెండింగ్ డీఏలుంటే ఒకే ఒక్క డీఏను విడుదల చేసి చేతులు దులుపుకుంది. అది కూడా డీఏ బకాయిలను 17 సమాన వాయిదాల్లో చెల్లిస్తామని హామీ ఇచ్చి నిలువున మోసం చేసింది.

### మళ్ళీ ఐదుకు చేరిన పెండింగ్ డీఏలు


ఎన్నికల సమయంలో పెండింగ్ డీఏలను తక్షణమే చెల్లిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి మ్యానిఫెస్టోలో పొందుపరిచింది. అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల తర్వాత ఉద్యోగ సంఘాలు జేఏసీగా ఏర్పడి కార్యాచరణ ప్రకటిస్తే దిగివచ్చిన సర్కారు ఎట్టకేలకు ఒకే ఒక్క డీఏ విడుదల చేసింది. దీంతో పెండింగ్ డీఏలు నాలుగు అయ్యాయని అంతా అనుకున్నారు. అంతలోనే మళ్లీ జనవరి 2025 రావడంతో మరో కొత్త డీఏ బాకీపడి నాలుగు పెండింగ్ డీఏలు మళ్లీ ఐదుకు చేరాయి. దీంతో మళ్లీ పాత కథే అయ్యింది. ఇటీవలే కేంద్రం ప్రభుత్వం 3% డీఏను ప్రకటించింది. మరోవైపు ఈ నెల 6న క్యాబినెట్ సమావేశం జరగనుండటం, త్వరలోనే బడ్జెట్ ప్రవేశపెట్టనుండటంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు డీఏలపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నారు.అబద్దాలతో ప్రభుత్వాన్ని నడిపించడం ఎక్కువ కాలం సాధ్యపడదని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ మ్యానిఫెస్టోలో చెప్పిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. ఏరియర్స్ సహా పెండింగ్ డీఏలు విడుదల చేస్తామన్నారు. పీఆర్సీ ఇస్తామని విస్మరించారు. హెల్త్ కార్డులు అయిపోయినట్టేనని చెప్పి ఉద్యోగులను మోసం చేస్తున్నారు. ఒక డీఏ ఇచ్చి ఐదు డీఏలు పెండింగ్‌లో పెట్టారు. మిగిలిన డీఏ కోసం మార్చి వరకు మార్చిలో ఇస్తారో లేదో అన్నది దేవుడెరుగు. క్యాబినెట్ సమావేశంలో చర్చించి పెండింగ్ డీఏలను విడుదలకు పోరాడాలని నాయకులపై వత్తిడి పెరుగుతుంది.

### గత ప్రభుత్వ నిరంకుశ పాలనే ఉద్యోగులకు శాపం

గత పదేళ్ళ పాటు అధికారం కేసీఆర్ నియంత పాలనే నేడు ఉద్యోగులకు శాపంగా పరిణమించింది. ఫ్రెండ్లీ ప్రభుత్వమని కల్లభోల్లి మాటలతో ఉద్యోగులను మోసం చేస్తు ఉద్యోగ సంఘాల నాయకుల ముందు ఎంగిలి బొక్కలు వేసి ఉద్యోగుల హక్కులను కాలరాచిన కేసీఆర్, కేటీఅర్ ప్రస్తుతం ఉద్యోగుల పరిస్థితిపై మొసలి కన్నీరు కార్చడం విడ్డూరం. ఉద్యోగుల పట్ల ఇంత ప్రేమను ఒలకబోస్తున్న మీరు మీ ప్రభుత్వంలో 4 డిఏలు ఎందుకు పెండింగ్ పుట్టారని పలువురు ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగులను తన భానిసలు తలచి జీతభత్యాలను సైతం 20 తారీకు వరకు ఇచ్చిన ఘన చరిత్ర మీది. మళ్ళీ ఉద్యోగుల కోసం ఏదో ఘనకార్యం చేసినట్లు ప్రస్తుత ప్రభుత్వంపై పెడబొబ్బలు పెట్టినంత మాత్రాన మీరు పునీతులైపోరు. ఉద్యోగులకు మీరు చేసిన ద్రోహన్ని చరిత్ర మరవదని హెచ్చరిస్తు చాతనైతే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉద్యోగ సంఘాలతో కలిసి నడవాలని లేకుంటే ఫాంహౌస్ లో పడకేయాలని హితవు పలికారు.

# మరో భారీ ఎన్కౌంటర్..

**- ముగ్గురు నక్సల్స్ మృతి**



**బీజాపూర్ (ప్రశ్న న్యూస్)** ఛత్తీస్గఢ్లోని ధామ్తారి జిల్లాలో భారీ ఎన్కౌంటర్ జరిగింది. ఈ ఎదురుకాల్పుల్లో ముగ్గురు నక్సల్స్ మృతిచెందగా.. మరికొందరికి గాయాలయ్యాయి. నక్సలైట్ శిబిరాన్ని డీఆర్జీ సైనికులు ధ్వంసం చేశారు. ఖల్లారి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాదగిరి అడవుల్లో ఎన్కౌంటర్ కొనసాగుతోంది. కొండ ప్రాంతంలో 25 నుంచి 30 మంది నక్సలైట్లు ఉన్నట్లు సమాచారంతో భద్రతా బలగాలు గాలింపులు చేపట్టాయి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588